www.citytimesnews.com

# సిటీటైమ్స్

తెలుగు దినపత్రిక

Hyderabad | Adilabad | Rangareddy | Nalgonda | Medak | Mahaboobnagar | Karimnagar | Warangal | Khammam | Nizamabad

సంపుటి - 26 | సంచిక - 70 | హైదరాబాద్ | బుధవారం | తేదీ:11.03.2026 | పేజీలు 8 | వెల రూ.3 | epaper.citytimesdaily.com

## బిడ్డను అమ్మేసిన తల్లి

- తాగుడుకు డబ్బులు లేవనే కారణం
- మెదక్ జిల్లాలో దారుణ ఘటన
- పసిబిడ్డను 1.70 లక్షలకు అమ్మేసిన తల్లి
- అంగన్‌వాడీ టీచర్ అప్రమత్తతతో బయటపడిన ఘటన
- పసిబిడ్డను స్వాధీనం చేసుకున్న అధికారులు

9లో..

## అర్హత కలిగిన ఒక్క ఓటరును తొలగించబోం

- కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్
- ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి
- అర్హత కలిగిన ఓటర్ల పేర్లు ఎప్పటికీ తొలగించం

9లో..

# ఎల్‌పీజీ కొరతలేదు

- ఉత్పత్తి 10 శాతం పెరిగింది.. ప్రభుత్వవర్గాలు వెల్లడి
- కృత్రిమ కొరతను నిరోధించేందుకు చర్యలు



**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

దేశంలో ఎల్‌పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని మంగళవారం కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్‌పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి.

2లో..

# హైదరాబాద్‌లోనూ హోటళ్ల బంద్!

- కమర్షియల్ సిలిండర్ల కొరత
- ఆందోళనలో యాజమాన్యం
- పశ్చిమాసియాలో యుద్ధ ఉద్రిక్తతల వల్ల
- 6 వేల హోటళ్లపై సిలిండర్ల ప్రభావం



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇరాన్ దేశంపై ఇజ్రాయెల్‌అమెరికా కలిసి సంయుక్తంగా దాడులు చేస్తోంది. ఇరాన్ కూడా ప్రతి దాడులకు దిగుతోంది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలతో పాటు, చమురు క్షేత్రాలపై బాంబుల వర్షం కురిపిస్తోంది. ఫలితంగా యుద్ధ ప్రభావం వివిధ దేశాలపై పడుతోంది. భీకర దాడుల వల్ల అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ సరఫరా తగ్గిపోయింది. పశ్చిమాసియా యుద్ధం సెగ మన దేశంలో గ్యాస్ వినియోగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

ముఖ్యంగా మెట్రో నగరాలైన ముంబై, చెన్నై, బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్ వంటి నగరాలు ఎక్కువగా ప్రభావితం అవుతున్నాయి. గ్యాస్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడటంతో.. దేశీయ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గృహ వినియోగదారులకు అంటే డొమెస్టిక్ సిలిండర్లు, రైతులకు అవసరమైన ఎరువుల తయారీ ఫ్యాక్టరీలు, పవర్ ప్లాంట్‌లకు గ్యాస్ సరఫరాలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది.

2లో..



## నూతన గవర్నర్‌కు ఘన స్వాగతం

తెలంగాణ రాష్ట్ర నూతన గవర్నర్‌గా నియమితులైన శివ ప్రతాప్ శుక్లా శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబుతోపాటు ఉన్నతాధికారులను సీఎం ఆయనకు పరిచయం చేశారు.

## గోదావరి పుష్కరాలపై
# సర్కార్ ఫోకస్

- కేబినెట్ సబ్ కమిటీ కీలక సమావేశం
- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవు
- పకడ్బందీ చర్యలతో గోదావరి పుష్కరాలు
- పుణ్యక్షేత్రాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం
- రోడ్లు, ట్రాఫిక్ పై చర్యలు తీసుకోవాలి
- అధికారులను ఆదేశించిన మంత్రుల బృందం
- ఆధ్యాత్మిక వాతావరణంలో పుష్కరాలు
- ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తాం
- గోదావరి నదిపై ఉన్న పుష్కర ఘాట్ల అభివృద్ధి




**హైదరాబాద్, సిటీటైమ్స్**

గోదావరి నదీ పుష్కరాల కోసం తెలంగాణ ప్రభుత్వం కసరత్తులు ముమ్మరం చేస్తోంది. వచ్చే ఏడాది జూన్ 26వ తేదీన ప్రారంభమై జూలై 7వ తేదీతో ముగియనున్న గోదావరి పుష్కరాల కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు కాగా.. తాజాగా హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రుల సమావేశం జరిగింది. కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్న మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

2లో..

ఇక ఈ గోదావరి పుష్కర ఏర్పాట్లలో రోడ్లు భవనాలు శాఖ కీలక భూమిక పోషించనుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఆధ్యాత్మికతకు, టెంపుల్ టూరిజానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని వివరించారు. గోదావరి నది మహారాష్ట్రలో పుట్టినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రంలోనే అధికంగా నది పరివాహకం ఉంటుందని వెల్లడించారు. 2662027న గోదావరి పుష్కరాలు మొదలై 77 2027 వరకు కొనసాగుతాయని.. అన్ని శాఖలు, విభాగాలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.గోదావరి నది నిజామాబాద్ జిల్లా కందకుర్తి వద్ద తెలంగాణలోకి అడుగుపెట్టి.. భద్రాచలం వరకు ప్రవహిస్తుంది. ఈ వందల కిలోమీటర్ల మేర గోదావరి నది ప్రవహిస్తూ.. బాసర, ధర్మపురి, మంథని, కాళేశ్వరం, భద్రాచలం వంటి ఎంతో చరిత్ర కలిగిన ఆలయాలు, ఎన్నో ఆధ్యాత్మిక కేంద్రాల మీదుగా పయనిస్తుంది. ఇక కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్య స్నానాలు ఆచరించే పవిత్రనది గోదావరి కాగా.. దీన్ని తెలంగాణ గంగా నదిగా పిలుస్తారు. ఈ నేపథ్యంలోనే గోదావరి పుష్కరాలకు అంతే స్థాయిలో నిర్వహించేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని మంత్రులు పిలుపునిచ్చారు. పుష్కరాలకు భక్తులు మరింత సౌకర్యవంతంగా చేరుకునేలా రోడ్లు, భవనాలు శాఖ అన్ని రకాల ప్లాన్లను రెడీ చేస్తోంది.

## స్పీకర్‌పై కాంగ్రెస్
# అవిశ్వాస తీర్మానం



- లోక్‌సభలో చర్చ
- 10 గంటల సమయం కేటాయింపు
- అనంతరం తీర్మానంపై ఓటింగ్
- కాంగ్రెస్ ఎంపీ మహ మ్మద్ జావెద్ తీర్మానం

2లో..

## కోడి గుడ్డు ధర భారీగా పతనం

- ఒకప్పుడు కొండెక్కి కూర్చున్న గుడ్డు
- ఇప్పుడు భారీగా పతనం అవుతోంది
- పౌల్ట్రీ రంగం తీవ్ర ఆందోళన వ్యక్తం



8లో..

## ప్రభాకర్ రావుకు సుప్రీంలో
# ముందస్తు బెయిల్

- ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ ట్విస్ట్
- కండీషన్లు పెట్టిన సుప్రీం కోర్టు
- వాటిని ఉల్లంఘిస్తే ముందస్తు బెయిల్ రద్దు
- ఆధారాలను గానీ ట్యాంపర్ చేసినా..
- చేసేందుకు ప్రయత్నించినా.. రద్దు

2లో..



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణ రాజకీయాలను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రోజుకో మలుపు చోటు చేసుకుంటోంది. ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే.

## ఫీజులు బాదితే
# కుదరదు

- ఏవేవో పేర్లు చెప్పి బాదుతున్నరు
- ప్రైవేట్ కాలేజీలకు ప్రభుత్వం ఆదేశాలు!

2లో..

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ సహా పలు ప్రొఫెషనల్ కాలేజీలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ట్యూషన్ ఫీజు తప్ప ఇతర పేర్లతో అదనపు ఫీజులు వసూలు చేయకూడదని స్పష్టం చేసింది. రెగ్యులేటరీ కమిటీ ఇటీవలే ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్ కాలేజీల ఫీజును ఖరారు చేసిన విషయం తెలిసిందే.

# బాధితులకు ఇళ్ల పట్టాలు

## భూదాన్ భూముల వివాదం

- సర్కార్ కీలక నిర్ణయం
- 310 కుటుంబాలకు ఊరట
- ఇళ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం
- ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదలకు కొత్త ఆశలు

9లో..



**ఖమ్మం, సిటీ టైమ్స్**

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. గత నెలలో జరిగిన కూల్చివేతల వల్ల రోడ్డున పడ్డ పేదలకు అండగా నిలుస్తూ, రేపు (బుధవారం) ఖమ్మం కలెక్టరేట్ వేదికగా బాధితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల సమక్షంలో ఈ కార్యక్రమం వైభవంగా జరగనుంది. గత నెల 24న వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అక్రమ నిర్మాణాల పేరుతో అధికారులు చేపట్టిన కూల్చివేతలు రాజకీయంగా పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి.



# ఎల్‌పీజీ కొరతలేదు

న్యూఢిల్లీ, సిటీ టైమ్స్

దేశంలో ఎల్‌పీజీ కొరత లేదని, సరఫరాను స్థిరీకరించామని మంగళవారం కేంద్ర ప్రభుత్వవర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా దేశంలో పలు హోటళ్లు, రెస్టారంట్లు మూతపడినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం నుంచి స్పందన వచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రిఫైనరీలు ఎల్‌పీజీ ఉత్పత్తిని 10శాతం మేర పెంచాయని పేర్కొన్నాయి. కృత్రిమ కొరతను నిరోధించేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. ''ఎల్‌పీజీ సరఫరా విషయంలో సమస్యలను అర్థం చేసుకునేందుకు చమురు మార్కెటింగ్ కంపెనీలు వివిధ రెస్టారంట్ అసోసియేషన్లతో మాట్లాడుతాయి. ఇందుకోసం ఐఓసీ, హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లతో ఓ కమిటీ ఇప్పటికే ఏర్పాటైంది. హోటళ్లు, రెస్టారంట్ల అవసరాలకు తగ్గట్టుగా కమిటీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తుంది. అలాగే కొన్నిరోజుల వ్యవధిలోనే దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తి 10 శాతం మేర పెరిగింది. ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ కన్‌సైన్‌మెంట్ వివిధ వనరుల నుంచి వస్తోంది. కొత్త కన్‌సైన్‌మెంట్ కూడా వచ్చే అవకాశం ఉంది. పెట్రోలియం ఉత్పత్తుల విషయంలో మనం గతంలో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొన్నాం కానీ.. ఇప్పుడు అలాంటివి ఏమీ లేవు. ఇరాన్‌ఇజ్రాయెల్ ఘర్షణకు ముందువలే భారత రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో నడుస్తున్నాయి. మన ముడిచమురు దిగుమతుల్లో 70 శాతం హర్మూజ్ జలసంధి నుంచి కాకుండా ఇతర వనరుల నుంచి సమకూరుతున్నాయి. ఇక సంక్షోభం తర్వాత ఇతర దేశాల కంటే మనమే మెరుగ్గా మనం కోలుకుంటాం. అంతేగాకుండా శుద్ధిచేసిన చమురు ఎగుమతులను నియంత్రించడంపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు'' అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. వాణిజ్య సిలిండర్ల కొరత కారణంగా ముంబయి లో 20శాతం హోటళ్లు, రెస్టారంట్లు మూతపడ్డాయని హెటల్ హోటల్ అండ్ రెస్టారంట్ అసోసియేషన్ మంగళవారం వెల్లడించింది. పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే రెండు రోజుల్లో నగరంలోని సగం హోటళ్లు మూతపడతాయని పేర్కొన్న సంగతి తెలిసిందే. ఒక్కో వాణిజ్య సిలిండర్‌ను రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. బ్లాక్ విక్రయాలను అరికట్టేందుకు సిలిండర్ల బుకింగ్ వ్యవధిని ప్రస్తుతమున్న 21 రోజుల నుంచి 25 రోజులకు పెంచింది. అలాగే చమురు సంస్థలపై నిత్యావసర సరకుల చట్టాన్ని ప్రయోగించింది.

# హైదరాబాద్‌లోనూ హోటళ్ల బంద్!

హైదరాబాద్, సిటీ టైమ్స్



పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇరాన్ దేశంపై ఇజ్రాయెల్‌అమెరికా కలిసి సంయుక్తంగా దాడులు చేస్తోంది. ఇరాన్ కూడా ప్రతి దాడులకు దిగుతోంది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలతో పాటు, చమురు క్షేత్రాలపై బాంబుల వర్షం కురిపిస్తోంది. ఫలితంగా యుద్ధ ప్రభావం వివిధ దేశాలపై పడుతోంది. భీకర దాడుల వల్ల అంతర్జాతీయంగా చమురు, గ్యాస్ సరఫరా తగ్గిపోయింది. పశ్చిమాసియా యుద్ధం సెగ మన దేశంలో గ్యాస్ వినియోగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా మెట్రో నగరాలైన ముంబై, చెన్నై, బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్ వంటి నగరాలు ఎక్కువగా ప్రభావితం అవుతున్నాయి. గ్యాస్ సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడటంతో.. దేశీయ అవసరాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గృహ వినియోగదారులకు అంటే డొమెస్టిక్ సిలిండర్లు, రైతులకు అవసరమైన ఎరువుల తయారీ ఫ్యాక్టరీలు, పవర్ ప్లాంట్‌లకు గ్యాస్ సరఫరాలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించింది. సరఫరాలో ఎటువంటి అడ్డంకులు కలగకుండా ఉండేందుకు చమురు శుద్ధి సంస్థలపై ఇప్పటికే ఎస్మా చట్టాన్ని ప్రయోగించింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం హోటల్ పరిశ్రమను తీవ్ర ప్రభావం చూపుతోంది. గ్యాస్ కంపెనీలు డొమిస్టిక్ సిలిండర్లకు ప్రాధాన్యం ఇస్తుండటంతో కమర్షియల్ సిలిండర్ల సరఫరా గణనీయంగా తగ్గింది. దీంతో హోటళ్లు, రెస్టారెంట్లు నిర్వహణ భారంగా మారింది. కమర్షియల్ సిలిండర్ల కొరత కారణంగా హోటళ్లలో పొయ్యి వెలగని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే చెన్నై హోటల్స్ అసోసియేషన్ ఈ సంక్షోభంపై కేంద్రానికి మొరపెట్టుకుంది. బెంగళూరులో హోటల్స్ యాజమాన్యాలు హోటళ్లు, రెస్టారెంట్లు మూసేసి సమ్మెకు దిగి నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ముంబైలోనూ 20 శాతం మేర హోటళ్లు మూతపడ్డాయి. తాజాగా.. ఈ గ్యాస్ కొరత వేడి తెలంగాణకు కూడా తాకింది. రాష్ట్రంలో కమర్షియల్ సిలిండర్ల కొరతపై ఆందోళన వ్యక్తం చేస్తూ తెలంగాణ హోటల్స్ అసోసియేషన్ అత్యవసరంగా సమావేశమైంది. కేవలం హైదరాబాద్ నగరంలోనే సుమారు 6 వేల హోటళ్లపై ఈ ప్రభావం పడుతుండటంతో హోటళ్ల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. గిరాకీ ఉండే రంజాన్ మాసంలో గ్యాస్ సరఫరా లేకుంటే నిర్వహణ కష్టమని నిర్వహకులు భావిస్తున్నారు. బెంగళూరు తరహాలోనే తెలంగాణలో కూడా హోటళ్లు, రెస్టారెంట్లు మూసివేసి సమ్మెకు వెళ్లాలా? లేక ప్రభుత్వంతో చర్చలు జరపాలా? అనే అంశంపై తీవ్రంగా సమాలోచనలు చేస్తున్నాయి. గ్యాస్ సంక్షోభం త్వరగా సమసిపోకుంటే రాష్ట్రంలో పర్యాటక, సేవా రంగం తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని అంటున్నారు.

# గోదావరి పుష్కరాలపై సర్కార్ ఫోకస్

హైదరాబాద్; సిటీ టైమ్స్

మరీ ముఖ్యంగా గోదావరి నదిపై ఉన్న పుష్కర ఘాట్లను అభివృద్ధి చేయడం.. పుష్కర ఘాట్లకు వెళ్లే రోడ్లు వేయడం, తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ.. ముందుగానే ప్రణాళికలు తయారు చేసుకోవాల్సిన అవసరాన్ని మంత్రులు ప్రస్తావించారు. గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. మంత్రులతో చర్చించి గోదావరి నది ప్రాంత సీనియర్ మంత్రి శ్రీధర్ బాబు ఛైర్మన్‌గా కేబినెట్ సబ్ కమిటీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేశారని తెలిపారు.

ఇక ఈ గోదావరి పుష్కర ఏర్పాట్లలో రోడ్లు భవనాలు శాఖ కీలక భూమిక పోషించనుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఆధ్యాత్మికతకు, టెంపుల్ టూరిజానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని వివరించారు. గోదావరి నది మహారాష్ట్రలో పుట్టినప్పటికీ.. తెలంగాణ రాష్ట్రంలోనే అధికంగా నది పరివాహకం ఉంటుందని వెల్లడించారు. 2662027న గోదావరి పుష్కరాలు మొదలై 772027 వరకు కొనసాగుతాయని.. అన్ని



శాఖలు, విభాగాలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు.

గోదావరి నది నిజామాబాద్ జిల్లా కందకుర్తి వద్ద తెలంగాణలోకి అడుగుపెట్టి.. భద్రాచలం వరకు ప్రవహిస్తుంది. ఈ వందల కిలోమీటర్ల మేర గోదావరి నది ప్రవహిస్తూ.. బాసర, ధర్మపురి, మంథని, కాళేశ్వరం, భద్రాచలం వంటి ఎంతో చరిత్ర కలిగిన ఆలయాలు, ఎన్నో ఆధ్యాత్మిక కేంద్రాల మీదుగా పయనిస్తుంది. ఇక కోట్లాది మంది భక్తులు తరలివచ్చి పుణ్య స్నానాలు ఆచరించే పవిత్రనది గోదావరి కాగా.. దీన్ని తెలంగాణ గంగా నదిగా పిలుస్తారు. ఈ నేపథ్యంలోనే గోదావరి పుష్కరాలకు అంతే స్థాయిలో నిర్వహించేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలని మంత్రులు పిలుపునిచ్చారు. పుష్కరాలకు భక్తులు మరింత సౌకర్యవంతంగా చేరుకునేలా రోడ్లు, భవనాలు శాఖ అన్ని రకాల ప్లాన్లను రెడీ చేస్తోంది.

హ్యామ్ మోడల్ రోడ్ల కనెక్టివిటీతో పాటు.. అవసరమైన ప్రాంతాల్లో కాంక్రీట్ రోడ్లు, పుష్కర ఘాట్లు నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్తుందని మంత్రులు వివరించారు. గత అనుభవాల దృష్ట్యా.. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలని మంత్రులు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన పుష్కర ఘాట్లు, ఘాట్లకు వెళ్లేందుకు రోడ్లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాలని సూచించారు.

మరీ ముఖ్యంగా కోట్లలో వచ్చే భక్తులతో రద్దీ ఏర్పడుతుందని.. అందుకే వాహనాల రాకపోకలు, ట్రాఫిక్, వాహనాల పార్కింగ్‌పై దృష్టి పెట్టాలని మంత్రులు పేర్కొన్నారు. ఈ వాహనాలు, పార్కింగ్‌కు సంబంధించి అన్ని శాఖల అధికారులు, పోలీసులు సమన్వయంతో ఒక రూట్ మ్యాప్ రెడీ చేయాలని మంత్రులు సూచించారు. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, హర్కర వేణుగోపాల్, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, పోలీసులు పాల్గొన్నారు.

# ప్రభాకర్ రావుకు సుప్రీంలో ముందస్తు బెయిల్

హైదరాబాద్, సిటీ టైమ్స్

తెలంగాణ రాజకీయాలను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో రోజుకో మలుపు చోటు చేసుకుంటోంది. ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ ఇప్పటికే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్)ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న వారిని.. విదేశాల నుంచి రప్పించిన సిట్ అధికారులు.. వారిపై అనేక కేసులు పెట్టి నిందితుల జాబితాలో చేర్చారు. అయితే ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ జరుగుతుండగానే.. కీలక పరిణామం చోటుచేసుకుంది.

మాజీ ఐపీఎస్ అధికారి.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా ఉన్న ప్రభాకర్ రావుకు బిగ్ రిలీఫ్ లభించింది. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావును అరెస్ట్ చేయకుండా.. సుప్రీంకోర్టు తాజాగా ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ప్రభాకర్ రావుకు అరెస్ట్ నుంచి మినహాయింపు కల్పిస్తూ జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని అత్యున్నత న్యాయస్థానం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు చేస్తున్న దర్యాప్తుకు సహకరించాలని ప్రభాకర్ రావుకు సూచించింది. దీంతో ఈ కేసులో ప్రభాకర్ రావుకు అరెస్ట్ భయం నుంచి విముక్తి లభించనుంది. ఇక ఈ కేసులో సాక్ష్యాలను గానీ.. ఆధారాలను గానీ





ట్యాంపర్ చేసినా, చేసేందుకు ప్రయత్నించినా.. తాము మంజూరు చేసిన ముందస్తు బెయిల్ రద్దు అవుతుందని ప్రభాకర్ రావుకు సుప్రీంకోర్టు హెచ్చరికలు జారీ చేసింది. అదే సమయంలో సుప్రీంకోర్టు అనుమతి లేకుండా తెలంగాణ, దేశం దాటేందుకు వీలు లేదని ప్రభాకర్ రావుకు సూచించింది. ఈ కేసులో సాక్షులుగా ఉన్న వారిని ప్రభావితం చేసినా బెయిల్ రద్దు చేస్తామని స్పష్టం చేసింది. ట్రయల్ కోర్టు పర్మిషన్ లేకుండా ఎక్కడికీ వెళ్లకూడదని ప్రభాకర్ రావుకు తెలిపింది.

ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో గత ప్రభుత్వంలో పోలీస్ ఉన్నతాధికారులుగా పనిచేసిన కొందరిపై సిట్ అధికారులు కేసులు నమోదు చేశారు. అందులో ప్రభాకర్ రావుతోపాటు.. ప్రణీత్ రావు, రాధాకిషన్ రావు, తిరుపతన్న ఉన్నారు. అప్పట్లో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా వ్యవహరించిన ప్రభాకర్ రావుపై.. ఫోన్ ట్యాపింగ్ కేసులో పలు సంచలన ఆరోపణలను సిట్ అధికారులు మోపారు.


# స్పీకర్‌పై కాంగ్రెస్ అవిశ్వాస తీర్మానం

న్యూఢిల్లీ, సిటీ టైమ్స్

భారత పార్లమెంటరీ చరిత్రలో అరుదైన ఘట్టం ఆవిష్కృతం అయింది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంతో మంగళవారం సభ దద్దరిల్లింది. కాంగ్రెస్ ఎంపీ మహమ్మద్ జావేద్ ఈ తీర్మానాన్ని అధికారికంగా సభలో ప్రవేశ పెట్టగా.. దీనిపై చర్చకు సభాపతి సుముఖత వ్యక్తం చేశారు. ఏకంగా 10 గంటల పాటు సుదీర్ఘ చర్చకు సమయం కేటాయించడంతో దేశవ్యాప్తంగా రాజకీయ ఉత్కంఠ నెలకొంది.

**విపక్షాల ఆగ్రహానికి కారణాలివే..!**

స్పీకర్ పట్ల విపక్షాలు ఇంతటి కఠిన నిర్ణయం తీసుకోవడం వెనుక అనేక బలమైన కారణాలు ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ముఖ్యంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడేందుకు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి తగిన సమయం, అవకాశం ఇవ్వలేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. అలాగే విపక్షాలకు చెందిన ఎనిమిది మంది



సభ్యులపై సస్పెన్షన్ వేటు వేయడం నిరంకుశ చర్యని వారు అభివర్ణించారు. కాంగ్రెస్ మహిళా ఎంపీలపై నిరాధార ఆరోపణలు చేసిన బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబేపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పుబట్టారు. ఈ మేరకు 118 మంది ఎంపీల సంతకాలతో కూడిన నోటీసును విపక్షాలు స్పీకర్ కార్యాలయానికి సమర్పించాయి.

**ప్రత్యేక సభాపతిగా జగదాంబికా పాల్**

సాధారణంగా స్పీకర్‌పైనే అవిశ్వాస తీర్మానం ఉన్నప్పుడు.. ఆయన సభను నడిపేందుకు అనర్హులు అవుతారు. దీంతో విపక్షాల విన్నపం మేరకు సీనియర్ ఎంపీ, చైర్ పర్సన్స్ ప్యానెల్ సభ్యుడు జగదాంబికా పాల్‌ను ప్రత్యేక సభాపతిగా నియమించారు. ఆయన సారథ్యంలోనే ప్రస్తుతం సభ్యుల మధ్య వాడివేడి చర్చ కొనసాగుతోంది.

**గెలుపెవరిది..?**

చర్చ ముగిసిన తర్వాత సభలో ఓటింగ్ నిర్వహించనున్నారు. తీర్మానం నెగ్గాలంటే సాధారణ మెజార్టీ అంటే 272 ఓట్లు అవసరం. ప్రస్తుతం బీజేపీ కూటమికి 293 మంది ఎంపీల మద్దతు ఉంది. కాంగ్రెస్, ఇతర పక్షాలకు కలిపి 238 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారు. సంఖ్యల పరంగా చూస్తే విపక్షాల తీర్మానం వీగిపోయే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అయితే స్పీకర్ పని తీరును దేశం దృష్టికి తీసుకెళ్లడంలో తాము విజయం సాధించామని విపక్షాలు భావిస్తున్నాయి.

# ఫీజులు బాదితే కుదరదు

**- స్పెషల్ ఫీజు పేరుతో రూ.8,500 వరకు వసూలు**

**- అదనపు ఫీజులపై ప్రభుత్వం ఆదేశాలు**

హైదరాబాద్, సిటీ టైమ్స్


తెలంగాణలో ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ సహా పలు ప్రొఫెషనల్ కాలేజీలపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ట్యూషన్ ఫీజు తప్ప ఇతర పేర్లతో అదనపు ఫీజులు వసూలు చేయకూడదని స్పష్టం చేసింది. తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ ఇటీవలే ఇంజినీరింగ్, ఫార్మసీ, మేనేజ్‌మెంట్ కాలేజీల ఫీజును ఖరారు చేసిన విషయం తెలిసిందే.

గతంలో కాలేజీలు స్పెషల్ ఫీజు పేరుతో రూ.8,500 వరకు వసూలు చేసేవి. కొన్ని కాలేజీలు అనధికారికంగా రూ.12,000 నుంచి రూ.16,000 వరకు కూడా తీసుకుంటుండేవి. ఇప్పుడు ఆ అదనపు ఫీజులపై ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ప్రైవేట్ కాలేజీలు ట్యూషన్ ఫీజు మాత్రమే వసూలు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. రూ.8,500 స్పెషల్ ఫీజు రద్దు చేసింది. అడ్మిషన్, ల్యాబ్, లైబ్రరీ పేర్లతో అదనపు ఫీజులకు నో చెప్పింది. ఏవేవో పేర్లు చెప్పి ఫీజులను వసూలు చేయకూడని స్పష్టం చేసింది. ఈ నిర్ణయంతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గనుంది.

రాష్ట్రంలోని ఇంజినీరింగ్, ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ, లా, బీఈడీ కాలేజీల ఫీజులను ఇటీవలే ప్రభుత్వం ఖరారు చేసింది. మూడేళ్ల బ్లాక్ పీరియడ్‌ను నిర్ణయించింది. ఈ విద్యాసంవత్సరం నుంచి మూడు సంవత్సరాలపాటు ఫీజులు కొనసాగుతాయి. ఈసారి చాలా కాలేజీలకు షాక్ ఇచ్చింది సర్కార్. కొన్ని కాలేజీల ఫీజును తగ్గించింది. కొన్ని కాలేజీలకు ఫీజును పెంచింది.

ఇక ఈసారి ట్యూషన్ ఫీజు తప్ప.. మరే ఇతర పేర్లతో ఫీజును వసూలు చేయకూడదని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. ఒక్క రూపాయి కూడా అధికంగా విద్యార్థుల నుంచి వసూలు చేయొద్దని తెలిపింది. కొత్త ఫీజులను ఖరారు చేసే సమయంలో విద్యాశాఖ, తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీ రెగ్యులేటరీ కమిటీ చర్చలు చేసింది. ట్యూషన్ ఫీజు తప్ప.. ఇతర పేర్లు చెప్పి వసూలు చేయడానికి వీల్లేదని చెప్పి.. ఈ మేరకు జీవో విడుదలైంది. అందుకే





జీవోలో ఈ విషయాలపై క్లారిటీ ఇవ్వలేదు.

విద్యార్థులు కాలేజీల్లో జాయిన్ అయ్యేటప్పుడు.. రిజిస్ట్రేషన్ పేరుతో రూ.2000 తీసుకునేవి. ఇందులో రూ.500 యూనివర్సిటీకి వెళ్లేవి. రీడింగ్ రూమ్, కాలేజీ మ్యాగజేన్, కంప్యూటర్, ఇంటర్నెట్.. ఇలా పలు పేర్లతో రూ.1000 చెల్లించేవారు. కాలేజీలకు యూనివర్సిటీలు కామన్ సర్వీస్ అందించడానికి రూ.1500 చెల్లించాలి. పాఠ్య ప్రణాళిక మార్పు, వెబ్‌సైట్ నిర్వహణ, అధ్యాపకులు శిక్షణ తదితర సర్వీసులకు వసూలు చేసేవారు. లైబ్రరీ, ప్రయోగశాల డిపాజిట్ కింద రూ.1000 చెల్లించాలి. కాలేజీల్లోని కోర్సులకు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు ఉంటే.. అడ్మిషన్ సమయంలో ట్యూషన్ ఫీ అదనంగా ఏడాదికి మరో రూ.3 వేలు చెల్లించాలి. అయితే తాజాగా వీటిపై జీవోలో క్లారిటీ ఇవ్వలేదు.

www.citytimesnews.com
GENERAL NEWS
epaper.citytimesdaily.com
సిటీటైమ్స్
బుధవారం | హైదరాబాద్
11.03.2026


# సిఎంఆర్ఎఫ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**
**- లబ్ధిదారులకు రూ.2.50లక్షల ఎల్వోసి అందజేత**

**కుత్బుల్లాపూర్, సిటీటైమ్స్:**

అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలలో చికిత్స పొందినవారు, చికిత్స నిమిత్తము వైద్య సేవలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుందని, అర్హులు సిఎంఆర్ఎఫ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పిలుపునిచ్చారు. దమ్ము భవాని అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి వైద్య పరీక్షల నిమిత్తము ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి రూ.2.50 వేల ఎల్వోసి మంజూరు చేయించి పత్రాలను సోమవారం వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మీ దేవేందర్, అరుణ్, లక్ష్మణ్, రంగా, సాయి తదితరులు పాల్గొన్నారు.





# స్వయం ఉపాధితో ఉజ్వల భవిష్యత్తు సొంతం చేసుకోవచ్చు

**- గ్లామర్ స్టూడియో, యూనిసెక్స్ సెలూన్ లను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, సిటీ టైమ్స్:**

స్వయం ఉపాధితో ఉజ్వల భవిష్యత్తు సొంతం చేసుకోవచ్చు అని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి వాసులు నూతనంగా ఏర్పాటు చేసిన గ్లామర్ స్టూడియో అండ్ యూనిసెక్స్ సెలూన్ షాప్‌ను ముఖ్య అతిథిగా హాజరైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, సిద్దనోల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- శేర్లింగంపల్లి అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) పిలుపు**
**- పరీక్షల ముందురోజు విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ ప్రోత్సాహం**
**- పరీక్షా సామగ్రి పంపిణీ చేసి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ సందేశం**

**శేరిలింగంపల్లి, మార్చి 10 (సిటీటైమ్స్):**

పట్టుదలతో చదివి 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని శేరిలింగంపల్లి అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు పదవ తరగతి విద్యార్థులకు పిలుపునిచ్చారు. పదో తరగతి బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే ఉద్దేశంతో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) శేరిలింగంపల్లి మండలం కౌన్సిల్ ఆధ్వర్యంలో మంగళవారం కొత్తగూడ, కొండాపూర్ ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ పరీక్షలను క్రమశిక్షణతో, ధైర్యంగా రాయాలని నాయకులు సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలంటే పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేలు వంటి విద్యాసామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ శేర్లింగంపల్లి మండల్ అధ్యక్షుడు టి.నితీష్, కార్యదర్శి జె.ధర్మతేజతో పాటు ఎగ్జిక్యూటివ్ సభ్యులు దుర్గాప్రసాద్, హరి హారన్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా గోపన్‌పల్లిలో రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవం



**- బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పూజలు**
**- నల్లగండ్ల డివిజన్‌లో భక్తిశ్రద్ధలతో వేడుకలు**

**శేరిలింగంపల్లి, మార్చి 10 (సిటీటైమ్స్):**

గోపన్‌పల్లిలోని రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని *బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా వేడుకున్నారు. మంగళవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నల్లగండ్ల డివిజన్ పరిధిలో గోపన్‌పల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నేత, గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా కార్యక్రమానికి హాజరయ్యారు. ఆయనకు రాగం జంగయ్య యాదవ్, రాగం హరి శంకర్ యాదవ్, శంకరి రాజు ముదిరాజ్ స్వాగతం పలికారు. అనంతరం సాయిబాబా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని ఆశీస్సులు పొందారు. గ్రామస్తులతో ముచ్చటించి పండుగ ఏర్పాట్లపై నిర్వాహకులను అభినందించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో పల్లపు సురేందర్, రాజు నాయక్, బల్ల వెంకటేష్ యాదవ్, రమేష్ గౌడ్, టీ. మల్లేష్ యాదవ్, దార్గుపల్లి పరమేశ్, అనిల్ సింగ్, నరేష్ సింగ్, భాస్కర్, బల్ల నరేష్, పల్లపు నర్సింగ్, ఇ. నరసింహ, శాంకరి శ్రీనివాస్, జి. పరశురాం, జి. రాము తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- సంబంధిత అధికారులతో కమిషనర్ శ్రీజన సమీక్ష**
**- భవన అనుమతులు వేగవంతం చేయాలని ఆదేశం**
**- పెండింగ్ కోర్టు కేసులు త్వరగా పరిష్కరించాలని సూచన**
**- జంక్షన్ అభివృద్ధి, రోడ్ల విస్తరణ పనులపై దృష్టి**
**- ప్రజల ఫిర్యాదులకు తక్షణ పరిష్కారానికి కృషి**

**సైబరాబాద్, మార్చి 10 (సిటీటైమ్స్):**



అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ఐఏఎస్ ఆదేశించారు. నగర విస్తరణతో నిర్మాణ కార్యకలాపాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో మంగళవారం టౌన్ ప్లానింగ్ అంశాలపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ఐఏఎస్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియ, అనధికార నిర్మాణాలపై తీసుకుంటున్న చర్యలు, పెండింగ్ కోర్టు కేసుల పరిష్కారం, జంక్షన్ అభివృద్ధి పనులు, ఆక్రమణల తొలగింపు, రోడ్ల విస్తరణ కార్యక్రమాలు, ఎల్ఆర్ఎస్ (లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) దరఖాస్తుల పరిశీలన, ప్రజల ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. నగరాభివృద్ధి పనులు సమర్థవంతంగా అమలవ్వాలంటే సంబంధిత అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని కమిషనర్ పేర్కొన్నారు.

**పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలి**

టౌన్ ప్లానింగ్‌కు సంబంధించిన పెండింగ్ కోర్టు కేసులు, వివిధ దశల్లో నిలిచిపోయిన ఫైళ్లను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ శ్రీజన ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఆలస్యం జరగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**అనధికార నిర్మాణాలపై కఠిన చర్యలు**

మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘిస్తూ నిర్మితమవుతున్న అనధికార భవనాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఫీల్డ్ స్థాయిలో పర్యవేక్షణను బలోపేతం చేసి అక్రమ నిర్మాణాలను ప్రారంభ దశలోనే గుర్తించి అడ్డుకోవాలని అధికారులను ఆదేశించారు.

**అనుమతుల ప్రక్రియ వేగవంతం చేయాలి**

భవన నిర్మాణ అనుమతుల మంజూరులో అనవసర ఆలస్యం జరగకుండా ప్రక్రియను వేగవంతం చేయాలని కమిషనర్ సూచించారు. దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటిస్తూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు.

**జంక్షన్ అభివృద్ధి, రోడ్ల విస్తరణపై దృష్టి**

నగరంలో ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని జంక్షన్ అభివృద్ధి పనులు, రోడ్ల విస్తరణ కార్యక్రమాలు వేగవంతం చేయాలని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఆక్రమణలను గుర్తించి తొలగించడంలో అధికారులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు.

**ప్రజల ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం**

టౌన్ ప్లానింగ్‌కు సంబంధించిన ప్రజల ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని కమిషనర్ శ్రీజన ఐఏఎస్ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజావాణి సహా ఇతర వేదికల ద్వారా వచ్చే వినతులను ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. సమావేశంలో టౌన్ ప్లానింగ్ విభాగ అధికారులు, ఇతర సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు. నగరాభివృద్ధి పనులు సమయానికి పూర్తి కావాలంటే శాఖల మధ్య సమన్వయం కీలకమని కమిషనర్ తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

**హైదరాబాద్, మార్చి 10, (సిటీ టైమ్స్ ):**

నేరేడ్ మెట్ డివిజన్ లోని బాలాజీ నగర్ లో గల శ్రీ హరి హర క్షేత్రం, శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రాబోయే బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆధ్యాత్మిక సభ జరిగింది. ఈ ఉత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహించాలని ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు కటికేల సుధాకర్, ట్రస్టీలు సంగీత, దమయంతి మొదలగు వారు నిర్ణయించారు. ఇలాంటి ఉత్సవాలకు ప్రత్యేకంగా పూజలు చేస్తామని, ప్రవచనాలు కూడా ఉంటాయని కమిటీ తెలిపింది. బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తిని ఈ సందర్భంగా కమిటీ వారు సత్కరించారు. గిరిజ, కళ్యాణి, జలంధర రాజు , ఉష కిరణ్, విజయ లక్ష్మి, మధు సూదన్ రావు మొదలగు వారు పాల్గొన్నారు. వచ్చే శ్రీ రామ నవమి పండుగ కూడా ఈ గుళ్ళో శోభాయమానంగా నిర్వహిస్తామని గుడి వ్యవస్థాపక అధ్యక్షుడు కటికేల సుధాకర్ తెలిపారు.



# మత్తు పానీయాలకు యువత దూరంగా ఉండాలి :సీఐ మల్లేష్

**- భాగ్యరథి డిగ్రీ కాలేజ్‌లో మత్తు పదార్థాలు దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు**

**చింతల్, సిటీ టైమ్స్:**

మత్తు పానీయాలకు యువత దూరంగా ఉండాలి అని మత్తు పదార్థాలకు బానిసలుగా మారి జీవితం నాశనం చేసుకోవద్దని జీడిమెట్ల సిఐ గడ్డం మల్లేష్ సూచించారు. మంగళవారం యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేందుకు వాటి వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు చింతల్‌లోని భాగ్యరథి డిగ్రీ కాలేజ్లో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌కు చెందిన సీఐ మల్లేష్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేసే ప్రమాదకరమైన అలవాట్లు అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాయుడు, డీఐ ధనుంజయ్ వారి బృందం పాల్గొని మత్తు పదార్థాల వల్ల ఆరోగ్యానికి, కుటుంబానికి సమాజానికి కలిగే నష్టాల గురించి వివరించారు. డ్రగ్స్ వినియోగంపై పోలీసులు తీసుకుంటున్న చర్యలను తెలిపారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ రాజ్, డైరెక్టర్ నల్ల జై శంకర్ గౌడ్ అలాగే బీకాం, బీఎస్సీ, బీబీఏ విద్యార్థులు, బోధన బోధనేతర సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కళాశాల యాజమాన్యం



మాట్లాడుతూ.. విద్యార్థుల్లో అవగాహన పెంపొందించేందుకు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.




# గోపన్‌పల్లిలో గంజాయి మొక్క సాగు గుట్టురట్టు

- గంజాయి విక్రయం, సాగుపై పోలీసుల సోదాలు
- కొండాపూర్‌లో ఇద్దరు నిందితులు అరెస్టు
- 8.37 కిలోల గంజాయి స్వాధీనం
- 43 గ్రాముల 'ఓజీ కుష్', మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం

సైబరాబాద్, మార్చి 9 (సిటీటైమ్స్):

మాదకద్రవ్యాల విక్రయం, సాగుపై సైబరాబాద్ పోలీసులు దాడులు నిర్వహించి ఇద్దరిని అరెస్టు చేశారు. శేరిలింగంపల్లి ప్రత్యేక దళం (ఎస్‌వోటీ) గచ్చిబౌలి పోలీసులతో కలిసి కొండాపూర్, గోపన్‌పల్లి ప్రాంతాల్లో వేర్వేరు చోట్ల దాడులు నిర్వహించి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వద్ద నుంచి మాదకద్రవ్యాలతో పాటు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

**కొండాపూర్‌లో గంజాయి విక్రయం**

విశ్వసనీయ సమాచారం మేరకు మార్చి 9న మధ్యాహ్నం శేరిలింగంపల్లి ఎస్‌వోటీ పోలీసులు గచ్చిబౌలి పోలీసులతో కలిసి కొండాపూర్‌లోని స్ప్రింగ్ వ్యాలీ ప్రాంతంలోని కోటా రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో దాడి నిర్వహించారు. ఫ్లాట్ నం.401లో గంజాయి విక్రయిస్తున్న కాకూరు పవన్ కుమార్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీలో 8.37 కిలోల గంజాయి, 43 గ్రాముల 'ఓజీ కుష్' మాదకద్రవ్యంతో పాటు మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన మాదకద్రవ్యాలను పంచనామా ప్రకారం సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేశారు.

**గోపన్‌పల్లిలో గంజాయి సాగు**

అదే రోజు సాయంత్రం శేరిలింగంపల్లి ఎస్‌వోటీ పోలీసులు గచ్చిబౌలి పోలీసులతో కలిసి గోపన్‌పల్లి ఎన్‌టీఆర్ నగర్‌లోని కింగ్‌స్టోన్ విల్లాస్ వెనుక భాగంలో ఉన్న బీఎల్‌కే రెడ్డి ఫార్మ్‌స్‌లో దాడి నిర్వహించారు. అక్కడ వాచ్‌మన్‌గా పనిచేస్తున్న మతా బదల్ అక్రమంగా గంజాయి మొక్కను సాగు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని 272 గ్రాముల గంజాయి మొక్కతో పాటు ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. గంజాయి సాగు, విక్రయం వంటి మాదకద్రవ్యాల అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని గచ్చిబౌలి పోలీసులు ప్రజలకు సూచించారు. తమ పరిసరాల్లో ఇలాంటి కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ మార్గదర్శకత్వంలో, మాదాపూర్ డీసీపీ పర్యవేక్షణలో గచ్చిబౌలి పోలీసు సిబ్బంది ఈ దాడులు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు.

# గోపన్ పల్లి జర్నలిస్ట్ కాలనీలో అభివృద్ధి పనులను చేపట్టాలి



పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీకి కాలనీ వాసుల వినతి

శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి జర్నలిస్ట్ కాలనీ ఫేజ్ త్రీలో అభివృద్ధి పనులను చేపట్టాలని జర్నలిస్ట్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు బ్రహ్మాండభేరి గోపరాజు ఆధ్వర్యంలో కాలనీ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు పిఎసి చైర్మన్ శ్రీ అరెకపూడి గాంధీని మంగళవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఎప్పుడో కాలనీ ఏర్పడినప్పుడు వేసిన కరెంట్ స్తంభాలు మార్చాలనీ కోరారు. దీనికి వెంటనే స్పందించిన గాంధీ మాట్లాడుతూ ప్రమాదకరంగా ఉన్న ఐరన్ స్తంభాల స్థానంలో సిమెంట్ విద్యుత్ స్తంభాలను వేయాలని డీఈ యాదగిరిని ఫోన్ లో ఆదేశించారు. నిర్ణీత వాటర్ సరఫరాకు, అదనపు సరఫరా మంజూరుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. కాలనీలో డ్రెయినేజీ వ్యవస్థను దశలవారీగా మెరుగుపరుస్తానని హామీ ఇచ్చారు. కాలనీలో అంతర్గత రహదారులు, శానిటేషన్, వీధి దీపాలు తదితర సమస్యలను పిఎసి చైర్మన్ గాంధీ దృష్టికి తీసుకురాగా వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని, అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, కాలనీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని, ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్థానని చైర్మన్ గాంధీ చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఎం వేణుగోపాల్, ప్రభాకర్, హనుమంతరావు, పెద్దిరాజు, సైదారెడ్డి,పద్మనాభరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వర్క్‌షాప్

- గండిపేట గోల్కొండ రిసార్ట్‌లో కేటీఆర్ దిశా నిర్దేశం
- పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

హైదరాబాద్, సిటీ టైమ్స్:



బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలకు నిర్వహించిన వర్క్‌షాప్‌లతో ప్రజాప్రతినిధులకు సభా వ్యవహారాలపై మరింత అవగాహన కల్పించి ప్రజా సమస్యల పరిష్కారానికి దోహదపడతాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. గండిపేటలోని గోల్కొండ రిసార్ట్‌లో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వర్క్‌షాప్‌లో మల్కాజ్‌గిరి నియోజకవర్గ శాసన సభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు , మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి,బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ లీడర్లు , సబితా ఇంద్రారెడ్డి తలసాని శ్రీనివాస్ యాదవ్, అసెంబ్లీ విప్ . వివేకానంద గౌడ్ హాజరయ్యారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, సభలో ప్రజా సమస్యలను సమర్థవంతంగా ఎలా లేవనెత్తాలి అనే అంశాలపై ప్రజాప్రతినిధులకు ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా సభా నియమాలు (రూల్ బుక్), రాజ్యాంగ అంశాలు, సభా వ్యవహారాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, శాసన మండలి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు మహమ్మద్ మహమ్మద్ అలీ, మధుసూదనాచారి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు సహా పలువురు సీనియర్ నాయకులు ప్రత్యేక సెషన్లలో పాల్గొని ప్రజాప్రతినిధులకు సూచనలు చేశారు. వర్క్‌షాప్ ముగింపు సెషన్‌లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో కలిసి పాల్గొని అసెంబ్లీ సమావేశాల్లో ప్రజా సమస్యలను బలంగా ప్రస్తావించే అంశాలపై నిర్వహించిన దిశానిర్దేశ కార్యక్రమాన్ని శ్రద్ధగా అనుసరించారు.

# ఆల్విన్ కాలనీలో కమిషనర్ శ్రీజన ఆకస్మిక తనిఖీ





- బృందావన్ కాలనీలో శానిటేషన్ విభాగంపై సమీక్ష
- స్క్రాప్ వాహనాలను గుర్తించాలని అధికారులకు ఆదేశాలు
- ఆక్రమణలపై టౌన్ ప్లానింగ్‌తో ప్రత్యేక డ్రైవ్ సూచన

సైబరాబాద్, మార్చి 10 (సిటీటైమ్స్):

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజన ఐఏఎస్ కూకట్‌పల్లి జోన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ సర్కిల్‌లో ఆకస్మికంగా పర్యటించారు. హైదర్‌నగర్ డివిజన్-243 పరిధిలోని బ్రిందావన్ కాలనీలో డిప్యూటీ కమిషనర్, డీఈ, ఏఈ (శానిటేషన్) తదితర అధికారులతో కలిసి డోర్ టు డోర్ చెత్త సేకరణ విధానాన్ని పరిశీలించి శానిటేషన్ కార్యకలాపాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కాలనీలో పారిశుధ్య పరిస్థితులను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.

**చెత్త సేకరణపై వివరాలు తెలుసుకున్న కమిషనర్**

ఎస్‌ఏటీ ఆటో డ్రైవర్‌తో మాట్లాడిన కమిషనర్ అతనికి కేటాయించిన ఇళ్ల సంఖ్య, చెత్త సేకరణ విధానం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేటాయించిన ఇళ్ల వివరాలను రిజిస్టర్‌లో సక్రమంగా నమోదు చేయాలని శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచని గృహ యజమానులపై జరిమానాలు విధించే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**దుకాణాల తనిఖీ, స్క్రాప్ వాహనాలపై చర్యలు**

ఒక వాణిజ్య దుకాణాన్ని తనిఖీ చేసి అక్కడ ఉన్న డస్ట్‌బిన్, చెత్త నిర్వహణ పరిస్థితులను పరిశీలించారు. శానిటేషన్ నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత సిబ్బందిని హెచ్చరించారు. కాలనీలో స్క్రాప్ వాహనాలను పూర్తిగా గుర్తించలేదని గమనించిన కమిషనర్ వెంటనే అన్ని వాహనాలను గుర్తించి తొలగింపు నోటీసులు అతికించాలని అధికారులను ఆదేశించారు. వాణిజ్య దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి డస్ట్‌బిన్లు లేకపోతే జరిమానాలు విధించాలని సూచించారు.

**ఆక్రమణలు, పార్కింగ్ సమస్యలపై సూచనలు**

రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు అక్రమ ఆక్రమణలపై ఫిర్యాదు చేయగా టౌన్ ప్లానింగ్ విభాగంతో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. వెర్టెక్స్ అపార్ట్‌మెంట్స్ వద్ద ఆటో డ్రైవర్లు రోడ్లపై వాహనాలు నిలిపివేయడం వల్ల స్వీపింగ్ పనులకు ఆటంకం కలుగుతోందని పేర్కొని వెంటనే వాటిని తొలగించాలని సూచించారు. అలాగే రోడ్లపై కేబుల్ వైర్లు గుంపులుగా వేలాడుతున్నాయని గమనించి సంబంధిత కేబుల్ ఆపరేటర్లను పిలిపించి సమస్యను పరిష్కరించాలని డిప్యూటీ కమిషనర్లకు ఆదేశించారు. బ్రిందావన్ కాలనీ మొత్తం ప్రాంతంలో పచ్చి ఆకులు సహా చెత్తను పూర్తిగా తొలగించి శుభ్రత పనులు సక్రమంగా నిర్వహించాలని కమిషనర్ అధికారులకు సూచించారు.

# ఆక్రమణల నుంచి పార్కు స్థలానికి విముక్తి

- బొల్లారం అన్రిచ్ లేఅవుట్‌లో అక్రమ కట్టడాల కూల్చివేత
- పార్కు స్థలంలో నిర్మించిన ఏసీసీ గదులు తొలగింపు
- మళ్లీ ఆక్రమణలు జరగకుండా ప్రహరీ గోడ నిర్మాణానికి ఆదేశాలు

అమీన్‌పూర్, మార్చి 10 (సిటీటైమ్స్):



అమీన్‌పూర్ సర్కిల్-47 పరిధిలోని బొల్లారం గ్రామం అన్రిచ్ లేఅవుట్ (సర్వే నంబర్లు 81, 84)లో ఉన్న పార్కు స్థలాన్ని అధికారులు అక్రమ కట్టడాల నుంచి విముక్తి చేశారు. పార్కు స్థలంలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఏసీసీ గదులను ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం కూల్చివేసి భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు.

**పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలు**

అన్రిచ్ లేఅవుట్‌లోని పార్కు స్థలాన్ని కొందరు అక్రమంగా ఆక్రమించి ఏసీసీ గదులు నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. గతంలోనే ఈ భూమిని సంరక్షించేందుకు చుట్టూ కందకాలు తవ్వడం, ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టారు. అయితే కొందరు గుర్తుతెలియని వ్యక్తులు కందకాలను పూడ్చివేయడం, ఫెన్సింగ్‌ను తొలగించడం చేస్తూ ప్రభుత్వ చర్యలకు ఆటంకం కలిగించినట్లు అధికారులు తెలిపారు. ఈ విషయంపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమ నిర్మాణాలను కొనసాగించినట్లు వెల్లడించారు.

**ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందం చర్యలు**

ఈ నేపథ్యంలో అధికారులు ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టి పార్కు స్థలంలో నిర్మించిన ఏసీసీ గదులను కూల్చివేశారు. అనంతరం ఆ భూమిని తిరిగి ప్రభుత్వాధీనంలోకి తీసుకున్నారు. భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణలు జరగకుండా ఉండేందుకు అక్కడ శాశ్వత ప్రహరీ గోడ నిర్మించాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# ప్రేమ్ నగర్ కాలనీలో రూ. 20లక్షలతో మహిళ భవనం

- మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే గాంధీ
- కొండాపూర్ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ

శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:

కొండాపూర్ డివిజన్, నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలిపారు. మంగళవారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ కాలనీ లో మహిళ భవనం నిర్మాణానికి రూ. 20లక్షల అంచనా వ్యయంతో ( ఎస్డిఎఫ్ నిధులతో ) నిధుల మంజూరు కోసం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు పంపిన పత్రాలను కాలనీ వాసులకు పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ.. ప్రేమ్ నగర్ కాలనీ లో అభివృద్ధి లో భాగంగా మహిళ సోదరీమణుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో మహిళ భవనం నిర్మాణం కోసం నిధులు మంజూరు కాగానే మహిళ భవనంను త్వరితగతిన పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. మహిళ సోదరీమణులు చిన్న చిన్న సమావేశాలు, సభలు,ఫంక్షన్ లు నిర్వహించుకునేందుకు వీలుగా మహిళ భవనం ను నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రేమ్ నగర్ కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అన్నారు. ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు తిరుపతి, వాసల వెంకటేశ్వర రావు, గాజుల మహేందర్, కొనవేని రమేష్, వాసల శ్రీనివాస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# భద్రత–ఆరోగ్యంపై అవగాహన వేదిక

- సైబరాబాద్‌లో ఎస్‌సీఎస్‌సీ అవగాహన టౌన్‌హాల్
- మహిళల భద్రత, సామాజిక సమస్యలపై చర్చ
- ట్రాన్స్‌జెండర్‌ల పునరావాసానికి 'వికల్ప్' కేంద్రం ప్రస్తావన



**సైబరాబాద్, మార్చి 10 (సిటీటైమ్స్):**

మహిళల భద్రతతో పాటు ఆరోగ్య అవగాహన కూడా సమాజానికి అత్యంత అవసరమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్ అన్నారు. సమాజంలో భద్రత, ఆరోగ్యం, బాధ్యతాయుత సామాజిక భాగస్వామ్యంపై అవగాహన పెంపొందించేందుకు మంగళవారం సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) ఆధ్వర్యంలో టౌన్‌హాల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా "డైలాగ్ ఫర్ ఎ బెటర్ టుమారో" కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. పోలీసు అధికారులు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు, పౌర సమాజ సభ్యులు పాల్గొని భద్రత, ప్రజా ఆరోగ్యం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

**సంస్థల భాగస్వామ్యంతో సమస్యల పరిష్కారం**

ఎస్‌సీఎస్‌సీ సీఈఓ నవేద్ ఆలం ఖాన్ మాట్లాడుతూ సమాజంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవాలంటే సంస్థలు, పరిశ్రమలు, పౌర సమాజం పరస్పర భాగస్వామ్యంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి వేదికలు పరస్పర సహకారాన్ని బలోపేతం చేసి సురక్షిత సమాజ నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు.

**మహిళల భద్రతకు చర్యలు**

ఎస్‌సీఎస్‌సీ మహిళా భద్రతా ఫోరం సంయుక్త కార్యదర్శి మమత మాదిరెడ్డి మాట్లాడుతూ మహిళల భద్రత, సంక్షేమం కోసం చేపడుతున్న కార్యక్రమాలపై వివరించారు. మహిళల రక్షణకు అవసరమైన అవగాహన కార్యక్రమాల్లో సంస్థలు, సమాజం చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**మహిళలు, పిల్లల రక్షణకు ప్రత్యేక విభాగాలు**

సైబరాబాద్ మహిళా, శిశు భద్రత విభాగం డీసీపీ కె శ్రీజన మాట్లాడుతూ.. మహిళల భద్రత కోసం షీ టీమ్స్, సంగమిత్ర, మార్గదర్శక్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ వంటి విభాగాలు పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలు, పిల్లల రక్షణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**ట్రాన్స్‌జెండర్‌లకు 'వికల్ప్' కేంద్రం**

ట్రాన్స్‌జెండర్ సమాజం ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలను ప్రస్తావిస్తూ వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు "వికల్ప్" కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా కౌన్సెలింగ్, ఉద్యోగ అవకాశాల మార్గనిర్దేశం అందిస్తున్నట్లు చెప్పారు. ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవప్రదమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేట్ సంస్థలు ముందుకు రావాలని సూచించారు.

**ఆరోగ్యకర జీవనశైలిపై దృష్టి**

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్ మాట్లాడుతూ.. మహిళల భద్రతతో పాటు ఆరోగ్య అవగాహన కూడా సమాజానికి అత్యంత అవసరమన్నారు. కల్తీ ఆహారం నివారణతో పాటు ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అవలంబించాలని సూచించారు. "కిచెన్ టు క్లినిక్" భావనను ప్రస్తావిస్తూ ఆరోగ్య సంరక్షణలో జీవనశైలి కీలకమని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో "డైలాగ్ ఫర్ ఎ బెటర్ టుమారో" కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించి సురక్షిత, ఆరోగ్యకర, క్రమశిక్షణతో కూడిన సమాజ నిర్మాణానికి అందరూ కట్టుబడి పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు.

# పోగొట్టుకున్న ఫోన్లు తిరిగి యజమానుల చెంతకు





- సైబరాబాద్‌లో 10వ విడత పంపిణీ
- 1,016 మొబైల్ ఫోన్లు రికవరీ... విలువ రూ.3.04 కోట్లు
- సీఈఐఆర్ పోర్టల్‌తో గుర్తింపు

**సైబరాబాద్, మార్చి 10 (సిటీటైమ్స్):**

పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను గుర్తించి యజమానులకు తిరిగి అందజేసే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో మంగళవారం 10వ విడత మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్ స్వాధీనం చేసుకున్న మొబైల్ ఫోన్లను సంబంధిత బాధితులకు అందించారు. ఫోన్లు తిరిగి పొందిన బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

**1,016 ఫోన్లు స్వాధీనం**

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను గుర్తించి యజమానులకు అందజేస్తున్నారు. ఈ క్రమంలో 10వ దశలో మొత్తం 1,016 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.3,04,80,000గా అధికారులు తెలిపారు.

**విభాగాల వారీగా రికవరీ**

రికవరీ ప్రక్రియలో సీసీఎస్ శంషాబాద్ పరిధిలో 265, సీసీఎస్ శేరిలింగంపల్లి పరిధిలో 255, సీసీఎస్ కుత్బుల్లాపూర్ పరిధిలో 181, సీసీఎస్ కూకట్‌పల్లి పరిధిలో 160, సీసీఎస్ రాజేంద్రనగర్ పరిధిలో 155 మొబైల్ ఫోన్లను పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

**సీఈఐఆర్ పోర్టల్ వినియోగించాలి**

ఈ సందర్భంగా సీపీ డాక్టర్ ఎం రమేష్ మాట్లాడుతూ.. పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి యజమానులకు తిరిగి అందజేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్లను సులభంగా ట్రాక్ చేయవచ్చని చెప్పారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వెంటనే బాధితులు ఈ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తం కావాలి**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ హెచ్చరించారు. అధిక లాభాల పేరుతో వచ్చే పెట్టుబడి పథకాలు, అనుమానాస్పద లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తెలంగాణ వ్యాప్తంగా 'ఆపరేషన్ క్రాక్‌డౌన్' నిర్వహిస్తూ సైబర్ నేరగాళ్లకు సహకరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఫ్రీజ్ చేసిన బ్యాంక్ ఖాతాల నుంచి బాధితులకు వారి సొమ్ము తిరిగి అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

**ఫోన్ పోయిన వెంటనే జాగ్రత్తలు**

క్రైమ్స్ డీసీపీ ఎ ముత్యంరెడ్డి మాట్లాడుతూ.. ఫోన్ పోయిన వెంటనే సిమ్ కార్డు బ్లాక్ చేయించడంతో పాటు బ్యాంక్ ఖాతాలను తాత్కాలికంగా నిలిపివేయాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు బలమైన పాస్‌వర్డ్‌లు లేదా బయోమెట్రిక్ లాక్‌లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

**బాధితుల్లో ఆనందం**

ఫోన్లు తిరిగి పొందిన పలువురు బాధితులు పోలీసుల కృషిని అభినందించారు. అల్వాల్‌లో ఎగ్జిబిషన్‌కు వెళ్లిన సమయంలో మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న ఓ మహిళ తిరిగి దొరకదనుకున్న ఫోన్‌ను పోలీసులు అందజేయడంతో సంతోషం వ్యక్తం చేశారు. మరో బాధితుడు తన ఫోన్ చాలా కాలం క్రితమే పోయిందని, ఇక దొరకదనుకున్న సమయంలో పోలీసులు సమాచారం ఇవ్వడంతో ఆనందంగా అనిపించిందన్నారు. కరీంనగర్‌కు చెందిన వ్యక్తి నార్సింగ్ ప్రాంతంలో జేబులో నుంచి ఫోన్ పడిపోయిందని, అందులో బ్యాంక్ వివరాలు ఉండటంతో భయపడ్డానని తెలిపారు. అయితే పోలీసులు ఫోన్ తిరిగి అందజేయడంతో ఊపిరి పీల్చుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో క్రైమ్స్ డీసీపీ ఎ ముత్యంరెడ్డి, సైబర్ క్రైమ్ డీసీపీ టి. సాయి మనోహర్, క్రైమ్స్ ఏసీపీ వై నాగేశ్వర్ రావు, సీసీఎస్ విభాగాల ఇన్‌స్పెక్టర్లు, ఐటీ బృందం అధికారులు పాల్గొన్నారు.

# యువతకు వివేకానంద స్వామి జీవితం ఆదర్శం

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వి రజని

**వనపర్తి సిటీ టైమ్స్ మార్చ్ 10**

యువతకు స్వామి వివేకానంద జీవితం ఆదర్శం అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి రజని అన్నారు. నల్సా (డ్రగ్ అవేర్‌నెస్ అండ్ వెల్‌నెస్ నావిగేషన్ (డ్రగ్ ఫ్రీ ఇండియా) పథకం, 2025 లో భాగంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని డబ్ల్యూ. సి.సి.ఎం విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో నిలిపేందుకు యువకుల పాత్ర ముఖ్యమని తెలియజేశారు కావున యువకులు మత్తు, మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. మాదాకద్రవ్యాలను అమ్మిన, విక్రయించిన మరియు వినియోగించిన చట్ట ప్రకారం కఠిన శిక్షలు అమలు అవుతాయని తెలిపారు. మాదక ద్రవ్యాలపై ఉన్న అపోహలను నమ్మి వాటిని తీసుకొని అనారోగ్యాల బారిన పడవద్దని తెలిపారు. అదేవిధంగా బాల్యవివాహాల నిర్మూలన చట్టం, బాల కార్మికుల నిర్మూలన చట్టం మరియు ఫోక్సో యాక్ట్ గురించి వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి, కళాశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.









# మహిళా విద్యకై సావిత్రిబాయి పూలే పోరాటం అపూర్వం: రమేష్

**వనపర్తి టౌన్ సిటీ టైమ్స్ మార్చి 10**

సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే మహిళా బాలిక విద్య కోసం సాగించిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయమని సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్ అన్నారు. మంగళవారం వనపర్తి సిపిఐ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగాచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నిమ్న వర్గాల మహిళలు బాలికల విద్యకు నిషేధం ఉన్న కాలంలో మహారాష్ట్ర పూణేలో భర్త జ్యోతిరావు పూలే సహకారంతో 26 బాలికా పాఠశాలలను నడిపి విద్యాదానం చేశారన్నారు. దీనికి వ్యతిరేకంగా అగ్రవర్ణాలు దాడి చేసినా, అవమానించిన ఎదుర్కొని మహిళా విద్య కోసం పోరాడిన ఆమె చరిత్ర చిరకాలం గుర్తుండిపోతుందన్నారు. భర్త వద్ద చదువుకొని దేశంలో తొలి మహిళా టీచర్ గా చరిత్రకెక్కినఆమె పోరాట స్ఫూర్తితో బాలిక మహిళా విద్య కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కళావతమ్మ, దళిత కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, సిపిఐ నేతలు లక్ష్మీనారాయణ, వంశీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# రాములు యాదవ్ ఆధ్వర్యం లో సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు



**కొత్తకోట సిటీ టైమ్స్ మార్చి 10:**

కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రం లో భారతదేశంలో మహిళా విద్యకు పునాది వేసిన మహానుభావురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా వారికి బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనమైన నివాళులు అర్పించారు. కార్యక్రమం సందర్భంగారాములు యాదవ్ మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచి, మహిళల విద్య, సమానత్వం, సామాజిక న్యాయం కోసం అపారమైన సేవలు చేశారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె చేసిన కృషి భారత చరిత్రలో చిరస్మరణీయం. బాలికల విద్యను ప్రోత్సహించేందుకు ఆమె అనేక పాఠశాలలను స్థాపించి, మహిళలకు విద్యా అవకాశాలు కల్పించారు. యువత, మహిళలు సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యా, సామాజిక రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమానత్వం, విద్య, మహిళా సాధికారత కోసం ఆమె చూపిన మార్గాన్ని అనుసరించడం ప్రతి ఒక్కరి బాధ్యత.

అన్నారు సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను కొనసాగించేందుకు మనమందరం కట్టుబడి పనిచేద్దామన్నారు.ఈ కార్యక్రమంలో సిపియం మండల ప్రధాన కార్యదర్శి నిక్సన్ కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్ బోయజ్ మాజీ వార్డు సభ్యులు సుభాష్ నాటవెల్లి పెద్దతండ సర్పంచ్ పాండు నాయక్ వెంకటన్న గౌడ్ శివ శంకర్ యాదవ్ హోటల్ కురుమూర్తి నాగరాజు యాదవ్ వెంకటేష్ నసీర్ ఎంపిటిసి సత్యం యాదవ్ గంగాధర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 4న రాజేంద్రనగర్ లో హిందూ సమ్మేళనం

**హైదరాబాద్, మార్చి 10, (సిటీటైమ్స్ ):**

రాజేంద్రనగర్ హరిహర క్షేత్రం మైదానంలో ఏప్రిల్ 4న హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా పెండ్యాల రామకృష్ణను ఎన్నుకోగా కార్యానిర్వహక అధ్యక్షుడిగా బాలరాజు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి డా. అమరేందర్, కోశాధికారిగా చిన్మయ ను నియమించారు. కమిటీ ఏర్పాటు పై మాజీ సర్పంచ్ పెండ్యాల పాండు హర్షం వ్యక్తం చేశారు. హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రచార కమిటీ కార్యదర్శి వేముల రామకృష్ణ కోరారు.





# "ఓటీఎస్ సిక్సర్"

- నగర ప్రజలను ఆకట్టుకుంటున్న జిహెచ్ఎంసి ప్రచార వీడియోలు
- ప్రాపర్టీ టాక్స్ బకాయిల చెల్లింపుపై జీహెచ్ఎంసీ విస్తృత అవగాహన

**హైదరాబాద్, మార్చి10,(సిటీ టైమ్స్ ):**

ప్రాపర్టీ టాక్స్ బకాయిల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటీఎస్ (One Time Settlement) పథకంపై నగర ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు జీహెచ్ఎంసీ రూపొందించిన ప్రచార వీడియోలు, ఆడియోలు నగర ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది.నగర ప్రజలకు పథకం ప్రయోజనాలను సులభంగా అర్థమయ్యేలా రూపొందించిన ఈ ప్రచార సందేశాలు సామాజిక మాధ్యమాలు, డిజిటల్ వేదికల ద్వారా విస్తృతంగా ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తుంది. ప్రత్యేకంగా క్రికెట్ నేపథ్యంతో రూపొందించిన వీడియో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఓటీఎస్ పథకాన్ని ప్రజలకు సులభంగా చేరవేస్తోంది. పన్ను చెల్లింపుల్లో పారదర్శకతను పెంపొందించేందుకు జీహెచ్ఎంసీ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోనే ప్రాపర్టీ టాక్స్ స్వీకరిస్తున్నట్లు ఈ వీడియోలు, ఆడియోల ద్వారా తెలియజేస్తోంది. నగర ప్రజలు తమ ఆస్తి పన్నును జిహెచ్ఎంసీ పోర్టల్ (ghmc.gov.in), MyCURE యాప్, మీ సేవ కేంద్రాలు, అలాగే జీహెచ్ఎంసీ సిటిజన్ సర్వీస్ సెంటర్లలో సులభంగా చెల్లించవచ్చని అధికారులు తెలిపారు. ఇంటి పన్ను బకాయిలు ఉన్న వారు మార్చి 31లోపు చెల్లిస్తే వడ్డీపై 90 శాతం వరకు రాయితీ పొందే అవకాశం ఉందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటీఎస్ పథకం ద్వారా బకాయిలను సులభంగా చెల్లించుకునే ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నగర ప్రజలను కోరారు.

**ముమ్మరంగా ప్రచార కార్యక్రమాలు**

ఇప్పటికే ఎఫ్ ఎం రేడియో లు, బస్ షెల్టర్ ల ద్వారా ప్రాపర్టీ టాక్స్ బకాయిల చెల్లింపు, ఒ టి ఎస్ స్కీమ్ పై గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా జీహెచ్ఎంసీ ప్రచార కార్యక్రమాలను ఉధృతం చేసింది. "ఇంకెందుకు ఆలస్యం... వెంటనే మీ ఆస్తి పన్ను చెల్లించండి. ఈ అవకాశాన్ని వదులుకోకండి. నగరాభివృద్ధికి మీ వంతు సహకారం అందించండి" అని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ నగర ప్రజలకు పిలుపు నిచ్చారు.




## నిమ్స్ ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్

**పంజాగుట్ట, మార్చ్ 10,(సిటీ టైమ్స్ ):**

హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్ అమలు, బ్యాక్‌లాగ్ ఖాళీలు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్స్ డైరెక్టర్ ప్రో.నగరి బీరప్ప ఇటీవల జరిగిన వైద్యులు, ఇతర సిబ్బంది నియామకాలు, పదోన్నతుల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేసిన విధానాన్ని ఆధారాలతో క్లుప్తంగా వివరించారు. ఈ వివరాలపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ సంతృప్తి వ్యక్తం చేస్తూ ఇంకా పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను త్వరితగతిన భర్తీ చేయాలని సూచించారు. డైరెక్టర్ గారు తీసుకుంటున్న చర్యలను ఛైర్మన్ వెంకటయ్య గారు అభినందించారు.ఈ సమీక్ష సమావేశంలో కమిషన్ సభ్యులు చరణ్ రాజ్ ,కుశ్రం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీ నారాయణ, జిల్లా శంకర్, రేణు కుంట్ల ప్రవీణ్, నిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. నిమ్మ సత్యనారాయణ, డీన్ ప్రో.లిజా రాజశేఖర్, అదనపు మెడికల్ సూపరింటెండెంట్ డా. లక్ష్మీ భాస్కర్, ఆర్ ఎమ్ ఓ లు మరియు ఎస్సీఎస్టీ అసోసియేషన్ అధ్యక్షులు కేజియా, అసోసియేషన్ సభ్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.









# పనిచేసే కార్యకర్తలనే కాంగ్రెస్ పార్టీ అందలం ఎక్కిస్తుంది

**వనపర్తి టౌన్ సిటీ టైమ్స్ మార్చి 10**

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన నికార్సైన కార్యకర్తకు సముచిత గౌరవం కాంగ్రెస్ పార్టీ ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి అన్నారు. టీపీసీసీ అధిష్టానం ఆదేశాల మేరకు నూతనంగా ఎన్నుకోన్నున్న మండల అధ్యక్షుల కార్యవర్గానికి సంబంధించిన మంగళవారం పెద్ద మందడి మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి పెద్దపీఠం వేయబోతున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు, బూతు అధ్యక్షులకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించనుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చిన్న పెద్ద అన్న తారతమ్యాలు లేకుండా, సమాన అవకాశాలు ఇవ్వడంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటి నుంచి గతంలో పదవులు తీసుకుని పనిచేయకపోతే, ఎలాగోలాగా నెట్టుకొచ్చే వాళ్ళం.. గతంలో ఉన్న మాదిరిగా ఇప్పుడు ఉండదని, అందుకోసం ఏఐసీసీ అగ్రనేత మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నేతృత్వంలో గ్రామస్థాయిలో ప్రక్షాళన చేయాలన్న ఆలోచన విధానంతో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు పునర్నిర్మాణంలో భాగంగా దిశా నిర్దేశం చేస్తున్నారని గుర్తు చేశారు.నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష కార్యవర్గానికి త్వరలో శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను సద్వినియోగం చేసుకొని, పార్టీ కార్యకర్త నుంచి రాష్ట్ర స్థాయి నాయకుల వరకు ప్రతిపక్ష నాయకులు విమర్శిస్తే.. స్పందించి వెంటనే తగిన రీతిలో సమాధానం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ నంది మల్ల యాదయ్య, మాజీ డిసిసి అధ్యక్షుడు రాజేందర్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మొగిలి సత్యారెడ్డి, సత్యారెడ్డి, కోట్ల రవి, మాజీ జడ్పీటీసీ రమేష్ గౌడ్, సీనియర్ నాయకులు తిరుపతయ్య, ఎంపిపి శంకర్, గోవర్ధన్ సాగర్, జిల్లా యూత్ అధ్యక్షులు ఆదిత్య, పాండు సాగర్, సర్పంచులు, మండల పార్టీ నాయకులు పెంటన్న, కార్యకర్తలు , మహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో గోసేవకులకు ప్రాతినిధ్యం కల్పించాలి

- తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేశ్ అగర్వాల్

**హైదరాబాద్, మార్చి 10, (సిటీ టైమ్స్ ):**



గోసంరక్షణ, గోసేవలో నిమగ్నమైన కార్యకర్తలకు చట్టసభల ఎన్నికల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు, బీజేపీ జాతీయ కార్యవర్గ మాజీ సభ్యుడు మహేశ్ అగర్వాల్ కోరారు. ఆయన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మహేశ్ అగర్వాల్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వేలాది మంది గోసేవకులు నిస్వార్థ భావంతో గోసంరక్షణ, గోశాలల నిర్వహణతో పాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఎనలేని కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. అంకితభావంతో పనిచేస్తున్న ఇలాంటి కార్యకర్తలకు రాజకీయాల్లోనూ తగిన అవకాశాలు కల్పించాలని కోరారు. అప్పుడే వారు విధానపరమైన స్థాయిలో గోసంరక్షణకు సంబంధించిన సమస్యలను మరింత సమర్థవంతంగా లేవనెత్తగలరని ఆయన అభిప్రాయపడ్డారు. రాబోయే ఎన్నికల్లో గోసేవకులకు కూడా పార్టీ టిక్కెట్లు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని, తద్వారా సమాజ సేవలో ఉన్నవారు ప్రజాప్రతినిధులుగా మారేందుకు అవకాశం లభిస్తుందని ఆయన విజ్ఞప్తి చేశారు. గోసంరక్షణ అనేది కేవలం మత విశ్వాసాలకు సంబంధించిన విషయం మాత్రమే కాదని, భారతదేశ వ్యవసాయం, పర్యావరణం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలతో దానికి లోతైన సంబంధం ఉందని అగర్వాల్ స్పష్టం చేశారు. ఈ భేటీలో తెలంగాణలో గోశాలల ద్వారా జరుగుతున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి నితిన్ నబీన్‌కు ఆయన వివరించారు. గోసేవకు అంకితమైన కార్యకర్తలకు భవిష్యత్తులో రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే విషయంపై పార్టీ సానుకూలంగా స్పందిస్తుందని మహేశ్ అగర్వాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే, సంస్థాగత విషయాలతో పాటు గోసంరక్షణను బలోపేతం చేయడం, గోశాలల అభివృద్ధి తదితర కీలక అంశాలపై కూడా వీరి మధ్య చర్చలు జరిగాయి.

# చిన్న పత్రికలను చిదిమేయకండి

- ప్రభుత్వ ప్రకటనల బిల్లులు వెంటనే చెల్లించాలి
- ఐఅండ్ పీఆర్ కమీషనర్ కు టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య విజ్ఞప్తి

**హైదరాబాద్, మార్చి10, (సిటీ టైమ్స్ ):**



రాష్ట్రంలోని చిన్న,మధ్యతరహా పత్రికలను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని, ఈ ధోరణి సరైంది కాదని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లుగా చిన్న, మధ్య తరహా పత్రికలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని అన్నారు. చిన్న మధ్య తరహా పత్రికలకు, పీరియాడికల్స్ కు రాష్ట్ర ప్రభుత్వం సమాచార పౌర సంబంధాల శాఖ ద్వారా ఇచ్చిన ప్రకటనలకు సంబంధించిన బిల్లుల బకాయిలను ఇంతవరకు చెల్లించకుండా జాప్యం చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. ఒకవైపు అడ్వర్టైజ్మెంట్లు సక్రమంగా ఇవ్వకుండా, మరోవైపు ఇచ్చిన అడ్వర్టైజ్మెంట్లకు బిల్లులు ఇవ్వకుండా జర్నలిస్టులను, పత్రికల నిర్వాహకులను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. ప్రభుత్వ అణిచివేత ధోరణి వల్ల పత్రికల ప్రచురణకర్తలు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పత్రికల ప్రకటనల కోసం బడ్జెట్ ఉన్నప్పటికీ పిరియాడికల్స్,చిన్న, మధ్య తరహా పత్రికలకు ప్రభుత్వం అరకొర నిధులు కేటాయిస్తుందని, అయినప్పటికీ రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు కేవలం కొన్ని పెద్ద పత్రికలకు, యాడ్ ఎజెన్సీలకు మాత్రమే పెద్ద పీట వేసి సకాలంలో వాటికి బిల్లులు చెల్లిస్తూ, చిన్న మధ్య తరహా పత్రికలకు పెండింగ్ పెడుతున్నారని ఆరోపించారు. పైగా గత కొన్ని నెలలుగా పిరియాడికల్స్ కు ప్రభుత్వం ఇచ్చే ప్రకటలు పూర్తిగా నిలిపివేశారని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ కు ప్రభుత్వ నుండి రావాల్సిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లుల బకాయిలు వెంటనే చెల్లించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా రెగ్యులారిటీ ఉన్న చిన్న,మధ్య తరహా దిన పత్రికలు, పీరియాడికల్స్ ను ఎంపానల్మెంట్ చేయాలని, చిన్న పత్రికలకు పెద్ద పత్రికలతో సమానంగా ప్రభుత్వ ప్రకటనలు రెగ్యులర్ గా విడుదల చేయాలని,అడ్వర్టైజ్మెంట్స్ కు ఇవ్వాల్సిన బిల్లులను సకాలంలో విడుదల చేయాలని కోరారు. కాగా చిన్న, మధ్య తరహా పత్రికల పెండింగ్ బిల్స్ విషయమై మామిడి సోమయ్య మంగళవారం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంకతో ఫోన్లో మాట్లాడారు. బిల్స్ రాక చాలా మంది పత్రికల నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బిల్స్ చెల్లించాలని ఆయన కమీషనర్ ను కోరారు. పెండింగ్ బిల్స్ విడుదల చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ చెప్పారని మామిడి సోమయ్య తెలిపారు.

# "శివసాయిలో"అత్యంత వైభవంగా జరిగిన"మహిళా దినోత్సవ"వేడుకలు

**జ్యోతి పేరుపై పదివేల ఫిక్స్ డిపాజిట్**

**హుజురాబాద్ మార్చి 11**

**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**



శివసాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ పెద్దపల్లి బ్రాంచ్ లో కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు.. అదే విధంగా కంపెనీ సీనియర్ డైరెక్టర్ శ్రీమతి నాగుల కమల ఆధ్వర్యంలో... షేర్ హోల్డర్ నాగుల శ్రీధర్ నిర్వహణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా.. వైభవంగా జరిగాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తాడూరి శ్రీమన్నారాయణ ఈరోజు సాయంత్రం విలేకరులకు తెలియజేశారు. 2025 లో కూడా మహిళా దినోత్సవం వేడుకలు జరుపుకోవడం జరిగిందని... గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఈ వేడుకలు కన్నుల పండుగలా జరగడం అందరి దృష్టిని ఆకర్షించిందని శ్రీమాన్ తెలిపారు. పెద్ద సంఖ్యలో మహిళా మణులు ఈ కార్యక్రమానికి తరలి రావడం పట్ల శివసాయి మల్టీప్ట్ ప్రొడ్యూసర్ కంపెనీ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శివ సాయి సొసైటీ తరపున నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీకొండ రాజేశ్వరి కుమార్తె జుట్టు జ్యోతి పేరు మీద అక్షరాల పదివేల రూపాయలను ఫిక్స్ డిపాజిట్ చేయడం జరిగిందని పెద్దపల్లి బ్రాంచ్ మేనేజర్ దూడం కల్యాణి.. మూడవ వార్డు ప్రస్తుత కౌన్సిలర్ మూలంగూరి కమల్.. కాంగ్రెస్ బీసీ విభాగం రాష్ట్ర నేత తాడూరి శ్రీమన్నారాయణ ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన మహిళలందరూ ఆహ్లాదకరమైన... మనోరంజకమైన పాటలు ఆలపిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన వారందరినీ శాలువాలతో.. పూలదండలతో ఘనంగా సన్మానించడం జరిగింది. శివ సాయి సొసైటీని స్థాపించిన మేనేజింగ్ డైరెక్టర్ కు ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన మహిళా తల్లులు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. మహిళలు లేని సమాజాన్ని ఊహించలేమని.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని.. రానున్న రోజులలో చట్టసభలలో కూడా మహిళలకు 50% రిజర్వేషన్లు త్వరలోనే అందే అవకాశం ఉంటుందని... ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగవలసిన బాధ్యత ప్రతి మహిళపై ఉందని ఈ సందర్భంగా కంపెనీ ఎండి తో పాటుగా తాడు శ్రీమన్నారాయణ ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో మొలంగూరి కమల్.. తాడూరు శ్రీమాన్.. శివ సాయి కంపెనీ ఉద్యోగులు లక్ష్మీనారాయణ.. సాయి ప్రియ.. సరిత.. సుగుణ.. హారతి.. సంధ్య.. లక్ష్మి.. వాణి.. రాజేశ్వరి.. అంజమ్మ.. నాగరాజు.. లావణ్య.. సంజన.. బ్రాంచ్ మేనేజర్ దూడం కళ్యాణి.. ఆఫీస్ స్టాఫ్ గెల్లు శ్రీలత.. పేరుక రోజా రాణి.. తదితరులతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు.. కంపెనీ ఉద్యోగులు ఈరోజు జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో ఉత్సాహంగా పాల్గొనడం పట్ల శ్రీమాన్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఐడిహెచ్ కాలనీలో

# పిల్లల పార్క్ లను అభివృద్ధి చేయాలి

**- అధికారులకు జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ ఆదేశం**

**- కాలనీలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి.**

**హైదరాబాద్, ,మార్చి10,(సిటీ టైమ్స్ ):**




ఐడిహెచ్ డబుల్ బెడ్‌రూం ఇండ్ల కాలనీలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కులను అభివృద్ధి చేయాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా మంగళవారం సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని ఐడిహెచ్ డబుల్ బెడ్‌రూం కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, హౌసింగ్ ఎండీ గౌతమ్ ఆయనతో కలిసి పర్యటించారు. పాత వాంబే పథకంలో నిర్మించిన నాలుగు బ్లాకుల ఇళ్లను కమిషనర్ కలెక్టర్, హౌసింగ్ ఎండి తో కలిసి పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం గురించి టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో పిల్లల సంఖ్య ఎక్కువగా పెంచాలని, కేంద్రం తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పాత వస్తువులను తొలగించాలని అలాగే పిల్లలకు సమయానికి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. అదేవిధంగా గాంధీ పట్టణ ఆరోగ్య కేంద్రంలో పరిశీలన చేసి రోజువారీ బయోమెడికల్ వ్యర్థాలను వేరుగా చేపట్టాలని , పాత సామగ్రిని సత్వరమే తొలగించి ఆసుపత్రి తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మెడికల్ అధికారికి సూచించారు. కాలనీని కలియతిరిగి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని నివాసముంటున్న ప్రజలకు సూచించారు. కాలనీలో ఉన్న రెండు ఖాళీ స్థలాల్లో పిల్లల పార్కులను అభివృద్ధి చేయాలని సికింద్రాబాద్ జోనల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి , హౌసింగ్ ఎండి గౌతమ్ తో కలసి మారేడుపల్లి అంబేద్కర్ కాలనీలో పేదల ఇళ్లను పరిశీలించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీ ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అలాగే నివాసం ఉంటున్న కుటుంబాలు అక్కడ సమస్యలను కలెక్టర్ వివరించారు. ఈ ప్రాంత అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టే అవకాశాలపై పరిశీలిస్తుందని కలెక్టర్ అన్నారు .కార్యక్రమంలో జిహెచ్ఎంసి సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ మంగతాయారు, కవాడిగూడ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఆర్. పుష్పలత, సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం, తహసీల్దార్ పాండు నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.



**సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఖైరతాబాద్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ లో సావిత్రిబాయి పూలే విగ్రహానికి ఖైరతాబాద్ మాజీ కార్పొరేటర్ విజయ రెడ్డి పూలమాల వేసిఘనంగా నివాళ్ళు అర్పించినారు.కార్యక్రమంలో జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ యాదవ్ పాటు ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బస్తివాసులు పాల్గొన్నారు.**

**(జూబ్లీహిల్స్, సిటీ టైమ్స్ )**

## హుజురాబాద్ దళితుల నిరసనకు

# స్పందించిన మంత్రివర్యులు "పొన్నం"

**- అధికారులను సంప్రదించి తగిన చర్యలు తీసుకుంటా**

**- హామీ ఇచ్చిన మంత్రి**

**- అంతకుముందు నిరసనకు దిగిన దళిత నేతలు**

**హుజురాబాద్ మార్చి 11**
**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**



హుజురాబాద్ పర్యటనకు మంగళవారం రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ వస్తున్న విషయం తెలియడంతో ఈ ప్రాంతానికి చెందిన జిల్లా స్థాయి.. రాష్ట్రస్థాయి దళిత నేతలు స్థానిక బస్టాండ్ వద్ద నిర్మించ తలపెట్టిన అంబేద్కర్ భవన నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయిన విషయమై నిరసనకు దిగడంతో మంత్రి పర్యటన సందర్భంగా అందరి దృష్టి ఆ వైపు మళ్ళింది. బస్టాండ్ సమీపంలో నిర్మించ తలపెట్టిన అంబేద్కర్ భవనం అర్థాంతరంగా పునాదుల దశలోనే నిలిచిపోయిందని.. ప్రభుత్వాలు మారుతున్న... ప్రజా ప్రతినిధులు మారుతున్నప్పటికీ ఈ భవన నిర్మాణ పురోగతి విషయంలో ఏ ఒక్కరు ఏళ్లు గడుస్తున్నా స్పందించడం లేదంటూ దళితనేతలు మంత్రి రాక సందర్భంగా తమ నిరసన గళాన్ని వినిపించారు. హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా రొంటల సుహాసిని ఈరోజు పదవి బాధ్యతలు స్వీకరించే కార్యక్రమానికి మంత్రి స్థానిక మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్నప్పుడు దళిత నేతల నుండి మంత్రికి నిరసన ఎదురైంది. అయినప్పటికీ ఆయన ఎలాంటి అసహనం వ్యక్తం చేయకుండా సమావేశం అనంతరం మీతో మాట్లాడుతానని చెప్పి.. కార్యక్రమం ముగిసిన తర్వాత నేతలను ఆయన స్వయంగా కలుసుకున్నారు. బస్టాండ్ సమీపంలోనే అంబేద్కర్ భవన నిర్మాణాన్ని నిర్మించాలని నిర్ణయించి పునాదుల వరకు పనులు కూడా అధికారులు జరిపించాలని... ఆ తర్వాత సమస్య పెండింగ్లో పడిపోయిందని.. ప్రభుత్వాలు మారుతున్నాయని.. జిల్లా ఉన్నతాధికారులు కూడా మారుతున్నారని.. అదేవిధంగా ప్రజాప్రతినిధులు కూడా మారుతున్నప్పటికీ హుజురాబాద్ అంబేద్కర్ భవన నిర్మాణ పనులు మాత్రం పూర్తి కాకపోవడం పట్ల దళిత నేతలు మంత్రి సమక్షంలో అసహనం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని చైతన్యవంతమైన ప్రాంతంగా గుర్తింపు పొందిన హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ సంఘ భవనం లేకపోవడం శోచనీయమని.. దళిత ఉద్యమానికి పుట్టినిల్లుగా పేరుగాంచిన ఈ ప్రాంతంలో తరచుగా దళితులకు సంబంధించిన అనేక కార్యక్రమాలు.. సమావేశాలు జరుగుతుంటాయని.. సరియైన వేదిక లేకపోవడం వల్ల చెట్ల కింద.. ఖాళీ ప్రదేశాలలో తమ కార్యక్రమాలను నిర్వహించుకోవడం జరుగుతుందని.. తమకంటూ అంబేద్కర్ భవనం ఉన్నట్లయితే ఇలాంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉండదని ఈ సందర్భంగా దళిత నేతలు మంత్రితో పేర్కొన్నారు. ఈ కారణంగా అంబేద్కర్ భవన నిర్మాణ ప్రాంతంలో పిచ్చి మొక్కలు మొలిచాయని.. బాటసారులు..మూత్ర విసర్జనకు ఆ ప్రాంతాన్ని వినియోగించుకోనే పరిస్థితి ఏర్పడడం పట్ల వారు తమ నిరసనను తెలిపారు. హుజరాబాద్ ప్రాంతంతో మీకు ఎంతో అనుబంధం ఉన్నదని.. పార్లమెంటు సభ్యునిగా ఈ ప్రాంతానికి కూడా మీరు గతంలో ప్రాతినిధ్యం వహించిన విషయం అందరికీ తెలిసిందేనని.. ప్రస్తుతం కీలకమైన మంత్రిత్వ శాఖలలో పని చేస్తున్నందున ప్రభుత్వ పరంగా తక్షణమే తగినన్ని నిధులు కేటాయించి ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న అంబేద్కర్ భవన నిర్మాణ పనులను పూర్తి చేయించవలసిందిగా దళిత నేతలు మంత్రి పొన్నం ప్రభాకర్ కు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేయడం జరిగింది. దళిత నేతలు చెప్పిన విషయాలన్నింటినీ ఓపికతో ఆలకించిన మంత్రి అనంతరం మాట్లాడుతూ ఈ సమస్య గురించి తనకు ఇప్పుడే తెలిసిందని.. సంబంధిత అధికారులతో చర్చించి ఈ సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యకు సంబంధించిన వినతి పత్రాన్ని ఇవ్వవలసిందిగా మంత్రి కోరడం.. దళిత నేతలు అప్పటికే సిద్ధం చేసుకున్న వినతి పత్రాన్ని అందజేయడంతో పొన్నం ప్రభాకర్ ఆ వినతి పత్రాన్ని పూర్తిగా చదివి అంబేద్కర్ సంఘ భవన నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా మంత్రి తమకు హామీ ఇచ్చినట్లు తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తునికి సమ్మయ్య చర్చల వివరాలను విలేకరులకు తెలిపారు. నిరసన కార్యక్రమంలో దళిత నేతలు వేల్పుల ప్రభాకర్.. సీనియర్ జర్నలిస్ట్.. దళిత ఉద్యమకారుడైన భక్తుల రాజలింగం.. వేల్పుల రత్నం.. దిల్ శ్రీను తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో ఈ ప్రాంత దళిత నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి

# 2,50,000 ఎల్ఓసి

**- ఎల్ఓసి మంజూరు చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు**

**పెద్దమందడి సిటీ టైమ్స్ మార్చ్ 10**

హైదరాబాద్ మాదాపూర్ లో గల ఎమ్మెల్యే కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి అందజేసిన మణిగిల్ల గ్రామ నాయకులు మేరెడ్డి తిరుపతిరెడ్డి పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన పానుగంటి లోకేష్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు నిరుపేద కుటుంబం కావడం వలన ఆర్థిక స్తోమత లేక మెరుగైన వైద్యం చేయించుకునేందుకు తమకు ప్రభుత్వపరమైన ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరుతూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ని వారు కోరాగా అందుకు స్పందించిన ఎమ్మెల్యే వారికి మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ప్రభుత్వపరంగా రూ. 2,50,000 విలువగల ఎల్ఓ సి నీ మంజూరు చేయించారు మంజూరైన ఎల్ఓసి నీ మణిగిల్ల గ్రామ నాయకులు మేరెడ్డి తిరుపతి రెడ్డి మంగళవారం హైదరాబాద్ మాదాపూర్ లో గల ఎమ్మెల్యే కార్యాలయంలో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలమైన మాకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు అడిగిన వెంటనే రూ. 2,50,000 విలువగల ఎల్ఓసి నీ మంజూరు చేయించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు



# నివాస అనుమతి...కమర్షియల్ దందా?..

**- నివాస అనుమతులతో కమర్షియల్ భవనం.?..**

**- ఏఎస్ రావునగర్‌లో అక్రమ నిర్మాణం ఆరోపణలు..**

**- పార్కింగ్‌లో దుకాణాలు...అద్దెల దందా?..**

**- సెట్‌బ్యాక్ లేకుండా నాలుగు అంతస్తులు..**

**- మార్టిగేజ్ విడుదలపై అనుమానాలు..**

**- చర్యలు తీసుకోండి... స్థానికుల డిమాండ్..**








**ఏఎస్ రావునగర్, మార్చి 10 ( సిటీ టైమ్స్ ):**

ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. నివాస గృహ నిర్మాణానికి అనుమతులు పొందిన భవనాలను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారనే ఆరోపణలు స్థానికంగా తీవ్రంగా వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉప్పల్ జోనల్ పరిధిలోని కాప్రా సర్కిల్, ఏఎస్ రావునగర్ డివిజన్‌లోని జమ్మిగడ్డ ప్రాంతంలోని జి.ఆర్. రెడ్డి నగర్ చౌరస్తా వద్ద, ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో సుమారు 200 గజాల స్థలంలో నాలుగు అంతస్తుల భవనం నిబంధనలను పక్కనబెట్టి నిర్మించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతి పత్రాల ప్రకారం ఈ నిర్మాణం నివాస గృహంగా ఉండాల్సి ఉండగా, భూమి అంతస్తును పార్కింగ్‌కు కేటాయించినట్లు, ఒక అంతస్తును తాకట్టు చూపించినట్లు సమాచారం. కానీ వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. భూమి అంతస్తులో వాణిజ్య దుకాణాలు ఏర్పాటు చేయడమే కాకుండా, మొదటి, రెండో, మూడో అంతస్తులను కూడా పూర్తిగా వాణిజ్య కార్యకలాపాలకు అద్దెకు ఇచ్చినట్లు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా కనీస పక్కదూరం సెట్‌బ్యాక్ కూడా లేకుండా నిర్మాణం జరగడం వల్ల భవిష్యత్తులో అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ప్రమాదం తలెత్తే అవకాశముందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలకు తాకట్టు విడుదల చేయరాదనే నిబంధన ఉన్నప్పటికీ, ఈ భవనానికి తాకట్టు విడుదల కావడం అనుమానాలకు తావిస్తున్నదని స్థానికులు అంటున్నారు. అనుమతులు మంజూరు చేసే సమయంలో కఠినంగా వ్యవహరించే అధికారులు, నిర్మాణం పూర్తయ్యే దశలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, అనుమతుల ప్రకారం నిర్మాణాలు జరిగాయా లేదా అన్నది సమగ్రంగా పరిశీలించాలని కాప్రా డిప్యూటీ కమిషనర్ శ్రీహరిని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు తగిన పన్నులు విధిస్తే ప్రభుత్వానికి ఆదాయం కూడా పెరుగుతుందని, అధికారులు వెంటనే స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు...


Re - Complaint
(Prajavani)




## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన కౌన్సిలర్ క్రాంతి కుమార్ గౌడ్

**వనపర్తి సిటీ టైమ్స్ మార్చ్ 10**

వనపర్తి పట్టణంలో 30వ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన కౌన్సిలర్ వార్డులో మత సామరస్యం పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మంగళవారం సాయంత్రం వార్డు కౌన్సిలర్ క్రాంతి కుమార్ ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. వార్డులోని ముస్లిం పెద్దలు, యువకులు ఈ విందులో పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఉపవాస దీక్షలను విరమించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. రంజాన్ పండుగ క్రమశిక్షణకు, దాతృత్వానికి మరియు సోదరభావానికి నిదర్శనమని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరం కలిసి మెలిసి పండుగలు జరుపుకోవడం మన సంస్కృతి అని, వార్డు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులకు తన వంతుగా ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో తృప్తిని ఇచ్చిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు , స్థానిక నాయకులు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు




## కోడి గుడ్డు ధర భారీగా పతనం

**- ధర ఇప్పటికే రూ.4.50 వరకు పడిపోయింది**

**- ఇదే పరిస్థితి కొనసాగితే రూ.3 వరకు పడే చాన్స్**

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

ఒకప్పుడు కొండెక్కి కూర్చుకున్న కోడి గుడ్డు ధర ఇప్పుడు భారీగా పతనం అవుతోంది.. కోడి గుడ్డు ధరలు భారీగా పడిపోవడంతో పౌల్ట్రీ రంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితుల ప్రభావంతో గల్ఫ్ దేశాలకు గుడ్ల ఎగుమతులు నిలిచిపోవడంతో ధరలు ఒక్కసారిగా క్షీణించాయి. ప్రస్తుతం మార్కెట్‌లో కోడి గుడ్డు ధర ఇప్పటికే రూ.4.50 వరకు పడిపోయింది. ఇదే పరిస్థితి కొనసాగితే గుడ్డు ధర రూ.3 వరకు పడిపోవచ్చని పౌల్ట్రీ రంగానికి చెందిన వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గల్ఫ్ దేశాలకు గుడ్ల సరఫరా నిలిచిపోవడం వల్ల మార్కెట్‌లో సరఫరా పెరిగి ధరలు క్షీణిస్తున్నాయని వారు చెబుతున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే పౌల్ట్రీ రైతులు పెట్టిన పెట్టుబడి కూడా తిరిగి రాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారుల వివరాల ప్రకారం, ఒక్క గుడ్డు తయారీకి సుమారు రూ.4 వరకు ఖర్చు అవుతుంది. అయితే ప్రస్తుతం ధరలు ఆ స్థాయికి కూడా రాకపోవడం వల్ల రైతులు నష్టాలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతోంది. పౌల్ట్రీ ఫారమ్‌ల నుంచి వినియోగదారుడి వరకు గుడ్లు చేరేందుకు సాధారణంగా సుమారు 12 రోజుల సమయం పడుతుందని వ్యాపారులు చెబుతున్నారు. ఈ గడువు దాటితే గుడ్లు పాడైపోయే ప్రమాదం ఉండటంతో వాటిని రోడ్లపై పారబోయాల్సిన పరిస్థితి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యామ్నాయ దేశాలకు గుడ్ల ఎగుమతి అవకాశాలు కల్పించడం, అలాగే దేశంలో గుడ్ల వినియోగాన్ని పెంచే చర్యలు చేపట్టాలని పౌల్ట్రీ రంగానికి చెందిన వ్యాపారులు కోరుతున్నారు.



## అన్నదాతలకు అండగా14న నిరవధిక నిరాహార దీక్షకు సిద్ధమైన "ముచ్చ"బృందం

**- మద్దతు ప్రకటించిన రైతు ప్రజాసంఘాల జాతీయ నేతలు**

**హుజురాబాద్ మార్చి 11**
**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటూ రైతులను తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదని, రైతులను అవహేళన చేస్తూ చేస్తూ సిఎం రేవంత్ రెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం పట్ల రాష్ట్ర వ్యాప్తంగా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయని రైతు ప్రజా సంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రైతు మిత్ర ప్రజాసంఘాలరాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహ రెడ్డి,ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండాల్ రెడ్డి లు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. సిఎం రేవంత్ గారు విచక్షణ కోల్పోయి గతంలో ఓసి లోని ఒక సామాజిక వర్గాన్ని. జాతి నెపం తో అవహేళన చేశారని ఇప్పుడు అన్నం పెట్టే రైతన్నలను ఆత్మ గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలు చేయడం బాధాకరమని ఆవేదన చెందారు. రైతు భరోసా నిధులు ఈ అసెంబ్లీ సమావేశాల కు ముందు విడుదల చేయాలని. లేకుంటే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 16 న వేలాది మంది రైతులతో అసెంబ్లీనీ శాంతి యుత మార్గంలో త్రిముఖ వ్యూహంతో అష్ట దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు.రైతన్నల ఆగ్రహానికి గురి కాకముందే ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేసి పరువు కాపాడుకోవాలని హితవు పలికారు. గతంలో ఇదే కాంగ్రెస్ అధికారం లో ఉన్నప్పుడు 1990.91లో రైతు వ్యతిరేక విధానాల పై అప్పటి టీడీపీ జిల్లా అధ్యక్షుడు ముద్దసాని దామోదర్ రెడ్డి తో కలిసి తాము 60 వేల మంది రైతులతో 600 ట్రాక్టర్ల తో 200 బస్సులు, 300 లారీ ల ద్వారా తన సూచనలతో మా ప్రత్యేక కృషి ద్వారా కరీంనగర్ లో రైతుల తో భారీ బహిరంగ సభ నిర్వహించి ప్రభుత్వాన్ని గడ గడ లాడించామని రామారావు పేర్కొన్నారు. ఇప్పుడు అదేవిధంగా తమ సత్తా ఏమిటో ఏప్రిల్ 28 న నిర్వహించే రైతు మహాగర్జన సమర భేరి ద్వారా ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల ను ఎండగడుతామని సవాల్ విసిరారు. కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని , ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు. పైన లేవనెత్తిన అన్నదాతల డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 14 హుజురాబాద్ డివిజన్ ఐకాస, రైతు ప్రజా సంఘాల నాయకుడు ముచ్చా సమ్మిరెడ్డి హుజురాబాద్ అంబేద్కర్ కూడలి వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేపట్టిన సందర్భంగా మంగళవారం హుజురాబాద్ లో ఐకాస రాష్ట్ర, వివిధ జిల్లాల ముఖ్య నేతలతో రైతు ప్రజాసంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలాడి రామారావు తో పాటు రైతుమిత్ర ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహ రెడ్డి మాట్లాడుతూ అన్నదాతలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ హుజురాబాద్ లో 14 వ తేదీన నిరవరదిక నిరాహార దీక్షకు పూనుకున్న హుజురాబాద్ ప్రాంత రైతు ప్రజాసంఘాల నాయకుడు మచ్చా సమ్మిరెడ్డి కి మద్దతుగా తాము ఒక రోజు సంఘీభావం గా దీక్షలో తొలి రోజు తాము పాల్గొంటున్నట్లు ప్రకటించారు. రైతుల పంటల పై ప్రస్తుతం అమలు జరుగుతున్న గిట్టు బాటు ధరలు అన్న దాతలకు ఏ మాత్రం ఆమోదయోగ్యంగా లేనే లేవని రైతులు పండించిన పంటలకు రైతులే గిట్టు బాటు ధరలను నిర్ణయించుకునే అవకాశం కల్పించే విధంగా జాతీయ స్థాయిలో ప్రత్యేక చట్టం తీసుకు రావాలని. గ్రామీణ ప్రాంతాలలో ప్రస్తుత పరిస్థితుల్లో కూలీల కొరత పెరుగుతోందని, ఖర్చులు బాగా పెరిగి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రైతుల వ్యవసాయరంగానికి చేయూతనిచేందుకు, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు పెరగడం తో పాటు వ్యవసాయ రంగాన్ని బలోపితం చెయ్యాలంటే జాతీయ ఉపాధి హామీ పథకంలో వ్యవసాయ రంగాన్ని తక్షణమే అనుసంధానం చేయాలన్నారు. రైతు భీమా వయోపరిమితిని 70ఏళ్లకు పెంచాలని, 50ఏళ్లు నిండిన రైతులకు నెలకు కనీసం 6వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని సమావేశంలో పాల్గొన్న నాయకులు డిమాండ్ చేసారు. కార్యక్రమంలో నిరవధిక నిరాహార దీక్షకు పూనుకున్న హుజురాబాద్ ప్రాంత రైతు ప్రజాసంఘాల నాయకుడు ముచ్చా సమ్మిరెడ్డి ,రైతు ప్రజాసంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు, రైతు మిత్ర ప్రజా సంఘాల సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహ రెడ్డి, కార్యదర్శి పసుల స్వామి, ఓసి ఐకాస రాష్ట్ర నాయకులు ఎడ వెల్లి కొండాల్ రెడ్డి, పోరెడ్డి కిషన్ రెడ్డి,కొనిశెట్టి మునీందర్ కంకణాల సరోజన జనార్ధన్ రెడ్డి, కొన్నె సమ్మిరెడ్డి , వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలకు భయపడే వ్యక్తిని కాదు...

**- తప్పుడు ప్రచారాలు చేసే ఏ ఒక్కరిని వదిలిపెట్టం...**

**- వారి అక్రమాలు వెలికితీస్తుంటే.. గిట్టకనే నాపై దుష్ప్రచారం..**

**- ఇంటెలిజెన్స్ విధులు కూడా అక్రమ వ్యాపారులే చేస్తున్నారా?..**

**- బీసీ నాయకులపై ఉద్దేశపూర్వకంగానే దుష్ప్రచారం...**

**- మీ భరతం పట్టే వరకు విశ్రమించేది లేదు...**

**- బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్....**

**వనపర్తి టౌన్ సిటీ టైమ్స్ మార్చి 10**



తనపై సోషల్ మీడియాలో జరుగుతున్న అసత్య దుష్ప్రచారాలకు భయపడే వ్యక్తిని కాదని,తప్పుడు ప్రచారాలు చేసే ఏ ఒక్కరిని వదిలిపెట్టబోమని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఒక ప్రైవేటు హాల్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు తమపై సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని, దీనిపై ఫిబ్రవరి 4వ తారీఖున తెలంగాణ డిజిపికి, కొత్తకోట పోలీస్ స్టేషన్లో, సైబర్ క్రైమ్ లో కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.
అందులో కొందరి పేర్లు మా దృష్టికి వచ్చినప్పటికీ వారిలో కొందరు ప్రముఖ రంగంలో ఉండడంవల్ల అక్కడితో వదిలేయడం కూడా జరిగిందన్నారు. కానీ తిరిగి మంగళవారం తనను జిల్లా నుంచి బహిష్కరించినట్లు అదే వ్యక్తులు సోషల్ మీడియాలో వైరల్ చేయడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్టానికి చెందిన భూమా రాజగోపాల్ రెడ్డి అనే వ్యక్తిని సోషల్ మీడియా గ్రూపులో యాడ్ చేసి తనను అప్రతిష్ట పాలు చేసే కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.తాను ఎక్కడైనా ఒక్క రూపాయి అవినీతికి పాల్పడితే, రైస్ మిల్లర్లు, పెట్రోల్ పంపులు, ఇండస్ట్రీస్, స్కూల్స్, కాలేజీలు వంటి దగ్గర ఒక్క రూపాయి వసూలు చేసినట్లు ఆధారం ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు. అవినీతి అక్రమాలు మీరు చేసుకుంటూ ఇతరులపై నిందారోపణలు మోపడం క్షమించరాని నేరమన్నారు.
భూమా రాజగోపాల్ రెడ్డి అనే ఒక సైకో వెదవకు జిల్లాలోని కొంతమంది రెడ్లు కలిసి బీసీల ఎదుగుదలను చూసి ఓర్వలేక బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.
జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా అవినీతి అక్రమాలపై నిరంతర పోరాటం సాగిస్తున్నామని, అందులో భాగంగానే ఎక్సైజ్ సూపరింటెండెంట్, సివిల్ సప్లయ్ డిఎం, బీసీ వెల్ఫేర్ అధికారి వంటి కొంతమంది అవినీతి అధికారులపై బీసీ పొలిటికల్ జేఏసీ చేసిన పోరాట ఫలితంగానే సస్పెండ్ కావడం జరిగిందని గుర్తు చేశారు.మీరు చేసే అవినీతిపై ప్రశ్నించినందుకే తనను సోషల్ మీడియా వేదికగా టార్గెట్ చేశారని, ఇకనుంచి ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.
దమ్ము ధైర్యం లేకపోతే పెట్టిన పోస్టును ఎందుకు తొలగించారని, ఆడంగి వేషాలు ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. ఎలాంటి కార్డు లేకున్నా మిల్లుల దగ్గర వసూలు చేసింది, ఇసుక మాఫియా దగ్గర వసూలు చేసిన విషయాలు, పెట్రోల్ పంపులు దగ్గర, పాఠశాలల్లో, కాలేజీల్లో మీరు చేసిన అక్రమ వసూళ్లను బయటపెట్టి మీ భరతం పట్టే రోజులు దగ్గరకు వచ్చాయని హెచ్చరించారు.
తమ సొంత పనుల కోసం కొన్ని రోజులు ప్రజల మధ్య లేకపోయేసరికి ఇలాంటి గ్రామ సింహాలు వీధిన పడి మొరుగుతున్నాయని ఘాటు విమర్శలు చేశారు.
బహిష్కరించినట్లు పోస్టులు పెడితే అధికార యంత్రాంగం ఏం చేస్తుందని ప్రశ్నించారు. పోలీస్ విధులు, ఇంటలిజెన్స్ విధులు కూడా అక్రమార్కులే నిర్వహిస్తున్నారని, దీనిపై జిల్లా అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.
జిల్లాలో ఐటి యాక్ట్ పనిచేయడం లేదా? అని నిలదీశారు. ప్యాడి టెండర్లో పాల్గొనడానికి మక్తల్ నుంచి వచ్చిన వ్యక్తి అవినీతి బాగోతాలపై తమ పనితీరు చూపిస్తామని, మీ వెనుక ఉండి వ్యవహారాలు నడిపిస్తున్న వ్యక్తిని బయటికి లాగే వరకు రాచాల వదిలిపెట్టడని గుర్తు చేశారు.
ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు వివి గౌడ్, దేవర శివ, ధర్మేంద్ర సాగర్, అస్కని రమేష్, యశ్వంత్ గౌడ్, మ్యాదరి రాజు, సొప్పరి రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చెత్త తొలగింపు...చెరువుకు కొత్త ఊపు..

**- కాప్రా చెరువు శుభ్రత ప్రారంభం..**

**- చెత్త, పిచ్చి మొక్కల తొలగింపు..**

**- విద్యార్థులు, సిబ్బంది కలసి శుభ్రత..**

**- నీటి వనరుల రక్షణపై దృష్టి..**

**కాప్రా, మార్చి 10 (సిటీ టైమ్స్):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రూపొందించిన 99 రోజుల కార్యాచరణలో చెరువుల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ కాప్రా పరిధిలోని కాప్రా చెరువు పరిసరాల్లో విస్తృత పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. చెరువు చుట్టూ పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగిస్తూ కార్యక్రమాన్ని మల్కాజ్గిరి మహానగర పాలక సంస్థ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, పారిశుద్ధ్య సిబ్బంది, దోమల నియంత్రణ విభాగ సిబ్బంది కలిసి సుమారు 125 మంది పాల్గొని చెరువు పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి మాట్లాడుతూ నీటి వనరులను కాపాడుకోవడం, చెరువులను పరిశుభ్రంగా ఉంచడం ఆరోగ్యకరమైన జీవన విధానానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాప్రా పరిధి డిప్యూటీ కమిషనర్ శ్రీహరి, ఘన వ్యర్థాల నిర్వహణ విభాగం అధికారులు రవి, సానిటరీ పర్యవేక్షకుడు సుదర్శన్, దోమల నియంత్రణ విభాగ అధికారి రమేష్, ఇంజనీరింగ్ విభాగ అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం పర్యవేక్షకులు, పట్టణ అభివృద్ధి విభాగం సిబ్బంది, చెరువు పరిరక్షణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..






## బిడ్డను అమ్మేసిన తల్లి

**మెదక్, సిటీ టైమ్స్**

మెదక్ జిల్లాలోని హవేలి ఘన్ పూర్ లో దారుణం చోటు చేసుకుంది. మద్యసేవించేందుకు డబ్బులు లేకపోవడంతో కన్నబిడ్డను అమ్మేసింది కసాయి తల్లి. వివరాల్లోకి వెళితే.. లింగసానిపల్లి తండాకు చెందిన మంజుల అనే మహిళకు గత నెల 10వ తేదీన మగ బిడ్డ పుట్టాడు. మంజుల గత కొన్నాళ్లుగా మహిపాల్ అనే వ్యక్తితో సహజీవనం చేస్తోంది. వీరిద్దరికీ మద్యం అలవాటు ఉంది. మద్యానికి డబ్బులు లేకపోవడంతో, ప్రియుడు మహిపాల్ తో కలిసి తన పసిబిడ్డను కామారెడ్డికి చెందిన ఒక దంపతులకు రూ.1.70 లక్షలకు విక్రయించింది.అయితే.. బాలింతకు ఇవ్వాల్సిన గుడ్లు, పౌష్టికాహారం తీసుకోవడానికి ఎవరూ రాకపోవడంతో అనుమానం వచ్చిన అంగన్‌వాడీ టీచర్ మంజుల ఇంటికి వెళ్లి విచారించింది. దాంతో బిడ్డను అమ్మేసిన విషయం బయటపడింది. అంగన్‌వాడీ టీచర్ సమాచారంతో ఐసిడిఎస్ అధికారులు, పోలీసులు రంగంలోకి దిగారు. పసిబిడ్డను స్వాధీనం చేసుకుని, తల్లిని, బిడ్డను మెదక్ లోని సఖీ కేంద్రానికి తరలించారు.

## బాధితులకు ఇళ్ల పట్టాలు
## భూదాన్ భూముల వివాదం



**ఖమ్మం, సిటీ టైమ్స్**

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల భూదాన్ భూముల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. గత నెలలో జరిగిన కూల్చివేతల వల్ల రోడ్డున పడ్డ పేదలకు అండగా నిలుస్తూ, రేపు (బుధవారం) ఖమ్మం కలెక్టరేట్ వేదికగా బాధితులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల సమక్షంలో ఈ కార్యక్రమం వైభవంగా జరగనుంది. గత నెల 24న వెలుగుమట్ల భూదాన్ భూముల్లో అక్రమ నిర్మాణాల పేరుతో అధికారులు చేపట్టిన కూల్చివేతలు రాజకీయంగా పెద్ద ఎత్తున చర్చకు దారితీశాయి. సుమారు 15 ఏళ్ల క్రితమే తాము పట్టాలు పొందామని, తమ ఇళ్లను ఎలా కూల్చుతారని బాధితులు చేసిన పోరాటంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. దీనిపై లోతైన సర్వే నిర్వహించిన జిల్లా అధికారులు, ప్రాథమికంగా 310 మందిని అర్హులుగా గుర్తించి వారికి టోకెన్లు కూడా జారీ చేశారు. ప్రభుత్వం కేవలం ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వడమే కాకుండా, బాధితులు తమ కలల సౌధాన్ని నిర్మించుకోవడానికి 'ఇందిరమ్మ ఇళ్ల' పథకం ద్వారా ఒక్కొక్కరికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేయనుంది.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పేదలకు అన్యాయం జరగనివ్వబోమని, ఇది ఇందిరమ్మ ప్రభుత్వమని స్పష్టం చేశారు. భూమి లేని నిరుపేదలకు ఇళ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. వెలుగుమట్లలోని వివాదాస్పద భూమిని భవిష్యత్ అవసరాల కోసం లేదా ప్రజా ప్రయోజనార్థం ఉపయోగించాలని యోచిస్తున్న ప్రభుత్వం, బాధితులకు మాత్రం ఎక్కడా ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయంగా మెరుగైన స్థలాలను కేటాయించేలా చర్యలు చేపట్టింది. ఈ నిర్ణయంతో గత కొన్ని రోజులుగా ఆందోళనలో ఉన్న వందలాది కుటుంబాల్లో మళ్లీ వెలుగులు నిండనున్నాయి.

## అర్హత కలిగిన ఒక్క
## ఓటరును తొలగించబోం

**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

ఓటరు జాబితా నుంచి అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరును తొలగించబోమని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిమిత్తం సీఈసీ బృందం పశ్చిమబెంగాల్‌లో పర్యటించింది. ఈ క్రమంలో రాజకీయ పార్టీలు, అధికారులతో సమావేశాల అనంతరం జ్ఞానేశ్‌కుమార్ విలేకరులతో మాట్లాడారు. పశ్చిమబెంగాల్‌లో స్వేచ్ఛగా, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడటమే ఎన్నికల సంఘం మొదటి ప్రాధాన్యం అని అన్నారు. అర్హత ఉన్న ప్రతిఒక్కరూ తమ ఓటు హక్కును ఉపయోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా అర్హత కలిగిన ఓటర్ల పేర్లు ఎప్పటికీ తొలగించబోమని స్పష్టంచేశారు. రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారమే అన్ని రాష్ట్రాల్లో 'ప్రత్యేక సమగ్ర సవరణ' అమలవుతుందన్నారు. ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా ఉండటం, అర్హులైన వారి పేర్లు ఆ జాబితాలో ఉండేలా చూడటమే 'సర్' బాధ్యత అని అన్నారు. ఇక్కడ ఎన్నికలు ఎన్ని దశల్లో జరుగుతాయనేది.. రాష్ట్రప్రభుత్వం శాంతిభద్రతల విషయంలో చేపట్టే చర్యలపైన ఆధారపడి ఉంటుందన్నారు. బెంగాల్ ఎన్నికల ప్రక్రియలో.. ప్రభుత్వ ఉద్యోగులందరూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు విధులు నిర్వర్తించాలన్నారు.ఓటర్లపైనా, ఎన్నికల అధికారులపైనా రాజకీయ నేతలు ఎలాంటి బెదిరింపులకు పాల్పడినా సహించేది లేదన్నారు. పశ్చిమబెంగాల్‌లో దాదాపు 80వేల పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని.. వాటిల్లో దాదాపు 61,000 గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయన్నారు. ఓటింగ్ ప్రక్రియలో పారదర్శకతను పెంపొందించేందుకు రాష్ట్రంలోని అన్ని పోలింగ్‌బూత్‌లలో ఎలాంటి అవకతవకలు జరగకుండా వెబ్‌కాస్టింగ్ ప్రక్రియను అమలుచేస్తామని తెలిపారు.



# పొన్నం-ప్రణవ్ సమక్షంలో
# బాధ్యతలు స్వీకరించిన సుహాసిని

- అభివృద్ధి పనులకై ఆర్థికంగా చేయూతనివ్వండి
- ప్రణవ్ నాయకత్వంలో సమర్థవంతంగా పనిచేస్తా
- చైర్ పర్సన్ సుహాసిని వెల్లడి



**హుజురాబాద్ మార్చి 11**
**సిటీటైమ్స్ ప్రత్యేకప్రతినిధి**

హుజురాబాద్ మున్సిపాలిటీ మూడవ చైర్ పర్సన్ గా రొంటాల సుహాసిని మంగళవారం బాధ్యతలను స్వీకరించారు. కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేసి దాదాపు నెల రోజులు గడిచిన తర్వాత నేడు ఆమె తన ఛాంబర్ లో ఆసీనులయ్యారు. రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ నేటి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ఎప్పుడో రావలసి ఉండగా బిజీ షెడ్యూల్ కారణంగా మంత్రి పర్యటన వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు మంగళవారం మంత్రి ప్రభాకర్ తో పాటు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం.. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వోడితల ప్రణవ్ బాబు.. స్థానిక కమిషనర్ ఆర్ డి ఓ ఎమ్మార్వో వివిధ శాఖల అధికారుల సమక్షంలో నూతన చైర్ పర్సన్ గా సుహాసిని నేడు బాధ్యతలను స్వీకరించారు. హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని జమ్మికుంట హుజురాబాద్ వీణవంక ఇల్లంతకుంట కమలాపూర్ జమ్మికుంట టౌన్.. హుజురాబాద్ టౌన్ తదితర ప్రాంతాల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో మహిళలు ఈ కార్యక్రమానికి తరలి రావడం అందరి దృష్టిని ఆకర్షించింది. భారత రాష్ట్ర సమితి నుండి గెలుపొందిన కౌన్సిలర్లు... భారతీయ జనతా పార్టీ నుండి గెలుపొందిన కౌన్సిలర్లు సైతం పార్టీలకు అతీతంగా పాల్గొనడం అందరి దృష్టిని ఆకర్షించింది. టిఆర్ఎస్.. బిజెపి కౌన్సిలర్లు తమ తమ పార్టీలకు చెందిన శాలువాలు కప్పుకొని హాజరయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీలకు అతీతంగా సుహాసిని బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి హాజరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ రెండు పార్టీలకు చెందిన నూతన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ చైర్ పర్సన్ గందె రాధిక భర్త సీనియర్ టిఆర్ఎస్ నేత గందె శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికలప్పుడే రాజకీయాలు ముఖ్యమని.. ప్రస్తుతం గతంలో మాదిరిగా మున్సిపల్ పరిధిలోని 30 మంది కౌన్సిలర్లు కలిసికట్టుగా హుజురాబాద్ మునిసిపాలిటీ అభివృద్ధి కోసం కృషి చేస్తామని.. హుజురాబాద్ పట్టణంతో అనుబంధం ఉన్న పొన్నం ప్రభాకర్ ఈ పట్టణ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా అధిక నిధులను కేటాయించాలని గందె శ్రీనివాస్ ఈ సందర్భంగా కోరారు. బిజెపి కౌన్సిలర్ మనోజ్ మాట్లాడుతూ తాము కూడా పార్టీలకతీతంగా హుజురాబాద్ అభివృద్ధి కోసం నూతన చైర్పర్సన్ కు సహకరిస్తామని ప్రకటించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన చైర్ పర్సన్ సుహాసిని మాట్లాడుతూ హుజురాబాద్ అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా ప్రతి కౌన్సిలర్ తో సఖ్యతగా ఉంటూ ముందుకు సాగుతానని.. ఏ సమస్య ఉన్నను ప్రతి కౌన్సిలర్ తన దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. హుజురాబాద్ రోజురోజుకు జనాభాపరంగా దూసుకుపోతున్నదని... తదనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయవలసిన అవసరం ఉందని.. ఇందుకోసం కావలసిన నిధులను మంత్రివర్యులు ప్రభుత్వం నుండి మంజూరు చేయాలని పట్టణ ప్రజల తరఫున తాను విజ్ఞప్తి చేస్తున్నట్లు చైర్ పర్సన్ సుహాసిని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రణవ్ నాయకత్వంలో హుజురాబాద్ మునిసిపల్ చైర్ పర్సన్ పదవి కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్నదని.. అందువల్ల ఆయన నాయకత్వంలో సమర్థవంతంగా పనిచేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ ఇమేజ్ ను.. అలాగే ప్రణవ్ ఇమేజ్ ను కాపాడడం కోసం తాను పాటుపడతానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు. హుజురాబాద్ పట్టణంలో కోతుల బెడద ప్రధాన సమస్యగా తయారైందని... పాఠశాలలకు.. కళాశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులకు కోతల బెడద వల్ల ప్రతినిత్యం సమస్యలు ఎదురవుతున్నాయని... ఎంతోమంది ఈ బెడద వల్ల ఆస్పత్రుల పాలయ్యారని సుహాసిని గుర్తు చేస్తూ ఈ సమస్య పరిష్కారానికి ఫుల్ స్టాప్ పెట్టడానికి ప్రత్యేక కార్యాచరణను కమిషనర్ సహకారంతో అమలు చేస్తామని ప్రకటించారు. సుహాసిని అధికారికంగా బాధ్యతలు స్వీకరించడంతో ఆమె కుటుంబీకులు.. దగ్గరి బంధువులు.. దూరపు బంధువులు.. చిన్ననాటి మిత్రులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరై మంత్రి వెళ్లిపోయిన తర్వాత వారంతా చైర్ పర్సన్ తో విడివిడిగా ఫోటోలు దిగడం అందరి దృష్టిని ఆకర్షించింది. తన గెలుపులో ప్రధాన పాత్ర పోషించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు.. జర్నలిస్టులకు హామీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై నిత్యం ప్రజల్లో ఉంటూ పట్టణ సమస్యలపై దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా ఆమె హామీ ఇచ్చారు.

# ముఖ్యమంత్రి మాటగా చెబుతున్న..
# అభివృద్ధి చేస్తానని హామీస్తున్నా!






- హుజురాబాద్ తో తన బంధం విడదీయలేనిది!
- అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పని చేద్దాం
- కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి
- హుజురాబాద్ పర్యటనలో మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి

**హుజరాబాద్ మార్చి 11**
**సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి**

హుజురాబాద్ మునిసిపాలిటీ నూతన చైర్ పర్సన్ గా సుహాసిని పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి హాజరుకావాలని... ఆ ప్రాంత ప్రజలకు తన తరఫున శుభాకాంక్షలు తెలియజేయాలని... నా మాటగా చెప్పండి.. హుజురాబాద్ ప్రాంతం అభివృద్ధి చెందడానికి ప్రభుత్వం తరఫున హామీ ఇవ్వండి అని తాను హుజురాబాద్ పర్యటనకు వచ్చే ముందు ముఖ్యమంత్రి తనతో పేర్కొన్నట్లు రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. మంత్రి ప్రభాకర్ బిజీ షెడ్యూల్ కారణంగా సుహాసిని నూతన చైర్ పర్సన్ గా బాధ్యతలు స్వీకరించే కార్యక్రమం మూడు నాలుగు వారాలుగా వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ఈ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరగడం పట్ల కాంగ్రెస్ పార్టీ వర్గాలు హర్షవర్ధన్ చేస్తున్నాయి. మంత్రి ప్రభాకర్ తో పాటు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు సమక్షంలో సుహాసిని ఈరోజు బాధ్యతలు స్వీకరించారు. జమ్మికుంట హుజురాబాద్ వీణవంక వావిలాల కమలాపూర్ హుజురాబాద్ టౌన్ జమ్మికుంట టౌన్ తదితర ప్రాంతాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు తాజా సర్పంచులు.. పెద్ద ఎత్తున మహిళలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో హుజురాబాద్ మునిసిపల్ కార్యాలయం కిక్కిరిసిపోయింది. మంత్రి తోపాటు ఎమ్మెల్యే మెడికల్ సత్యం.. ప్రణవ్ బాబు తదితరులు అంబేద్కర్ చౌరస్తాకు చేరుకోగానే వారికి కాంగ్రెస్ శ్రేణులతో ఘన స్వాగతం లభించింది. అక్కడి నుండి బాణసంచా పేలుళ్ల మధ్య మున్సిపల్ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ జరిగింది. మధ్యమధ్యలో మాజీ రాజ్యసభ సభ్యులు స్వర్గీయ సింగాపురం రాజేశ్వరరావు.. బాబు జగ్జీవన్ రామ్ తదితరుల విగ్రహాలకు వీరంతా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం హుజురాబాద్ మునిసిపల్ కార్యాలయంలో ప్రజా పాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో వీరంతా పాల్గొన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో 30 ఏళ్ల అనుబంధం ఉన్నదని.. పార్లమెంటు సభ్యునిగా కూడా ఈ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందన్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. హుజురాబాద్.. జమ్మికుంట ప్రాంతాలు తనకు రెండు కళ్ళ వంటివని.. ఇక్కడ సమస్యలు తనకు తెలుసునని.. ఎన్నికలప్పుడే రాజకీయాల గురించి చర్చించుకోవాలని.. ఆ తర్వాత అభివృద్ధిలో అన్ని పార్టీలకు చెందిన వారు భాగస్వాములు కావాలని తాను భావిస్తానని పొన్నం ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. ఎంపీగా ఐదు సంవత్సరాలు పనిచేసిన సమయంలో హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా నిధులు మంజూరు చేసి అభివృద్ధి పరంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతానని ఆయన తెలిపారు. ప్రస్తుతం తాను హుస్నాబాద్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం భావిస్తున్నప్పటికీ ఆ ప్రాంతంతో పాటు హుజురాబాద్ నియోజకవర్గం కూడా సమదృష్టితో చూస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన 300 కోట్ల విలువ చేసి ప్రతిపాదనలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ప్రణవ్ బాబు ఏ సమస్యలను తన దృష్టికి తీసుకు వస్తారని.. ప్రణవ్ నేతృత్వంలో నాలుగు దశాబ్దాలుగా కానరాని ఉత్సాహం హుజురాబాద్ కాంగ్రెస్ లో ప్రస్తుతం కనిపిస్తున్నదని.. రాబోయే ఎన్నికలలో ప్రాణం ను శాసనసభ్యులు గెలిపించుకునే బాధ్యత ఈ ప్రాంత ప్రజలపై ఉందన్నారు. నూతన చైర్పర్సన్ గా బాధ్యతలు స్వీకరించిన సుహాసిని అందరి సూచనలను సలహాలను తీసుకుంటూ ప్రణవ్ నాయకత్వంలో హుజురాబాద్ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయడం ద్వారా ఈ ప్రాంత ప్రజల మెప్పును పొందాలని.. తాను కూడా సుహాసిని కి అభివృద్ధి పరంగా అండగా నిలుస్తారని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని.. ముఖ్యంగా మహిళల కోసం గతంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని.. వేల కోట్ల రూపాయలను భరిస్తూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వారి గౌరవాన్ని కాపాడడం కోసమేనని మంత్రి పేర్కొంటూ ఈ విషయంలో ప్రతి మహిళ ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చొప్పదండి ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మధ్య మధ్యలో ఏ ఎన్నిక వచ్చినప్పటికీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే విజయం సాధిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆర్థికంగా ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా తమ ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే సత్యం తెలిపారు. నూతన చైర్పర్సన్ సుహాసిని పార్టీలకు అతీతంగా మిగతా కౌన్సిలర్ల సహాయ సహకారాలతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. హుజరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ప్రణవ్ మాట్లాడుతూ గత నలభై ఏళ్లలో లేనటువంటి ఉత్సాహం ప్రస్తుతం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్లో కనిపిస్తున్నదని.. ప్రభుత్వ పరంగా అమలు జరుగుతున్న ప్రతి కార్యక్రమాన్ని నియోజకవర్గమంతట వేగవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల గృహ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి కావస్తున్నాయని.. ఇప్పటికే పెద్ద సంఖ్యలో గృహప్రవేశాలు కూడా జరిగాయని గుర్తు చేశారు. హుజురాబాద్ అభివృద్ధి కోసం మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని.. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.. కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ విషయాల్లో మంత్రి పొన్నం సహకరిస్తున్న తీరు మరువలేనిదని ప్రణవ్ గుర్తు చేశారు. హుజురాబాద్ పట్టణంలో పచ్చదనం పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇకముందు పట్టణంలో కోతుల బెడద ఉండకుండా మున్సిపాలిటీ ప్రత్యేక కార్యాచరణను రూపొందించిందని పేర్కొన్నారు. హుజురాబాద్ చైర్ పర్సన్ గా ఈరోజు బాధ్యతలు స్వీకరించిన సుహాసిని పట్టణ సమస్యల విషయంలో నిరంతరం దృష్టి సారించాలని.. నిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలని.. పట్టణ పరిశుభ్రతకు... డ్రైనేజీల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని.. వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రణవ్ నూతన చైర్ పర్సన్ కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు.. నియోజకవర్గం నలుమూలల నుండి తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు ఇతర పార్టీల నాయకులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# ఇది ఫిర్యాదు కాదు.. వాస్తవం!

"గాంధీ టాక్స్' సినిమా నా దగ్గరకు వచ్చినప్పుడు నిజంగా చాలా ఉత్సాహంగా అనిపించింది. కథేంటో తెలియదు కానీ ఇది సైలెంట్ ఫిల్మ్ అని మాత్రమే తెలుసు. దీనిపై దర్శకుడు కిశోర్ చాలా సంవత్సరాలు పనిచేశారు. విజయ్‌సేతుపతితో నేను దాదాపు మూడు సినిమాలు చేశాను. కానీ వాటిలో ఏవీ పనిచేయలేదు. ఇప్పుడు మా కలయికలో వచ్చిన ఈ మూకీ చిత్రానికి మంచి స్పందన రావడం సంతోషంగా ఉంది. దీని తర్వాత ఇంతియాజ్ అలీ దర్శకత్వం వహిస్తున్న 'ఓ సాథీ రే' అనే మరో వైవిధ్యమైన కథతో రాబోతున్నా".

ఎవరి పద్ధతి వారిది

"ఎంత బిజీ షెడ్యూల్‌లో ఉన్నా కూడా పని విషయంలో హద్దులు పెట్టుకోను. ఏదైనా నాకు మనస్ఫూర్తిగా అనిపిస్తే.. దాన్ని చేసేస్తాను. నాతో పనిచేసే వ్యక్తులను నేను ఇష్టపడితే.. సమయాన్నే మర్చిపోతాను. కొన్ని సార్లు సెట్‌లో ప్రతిదీ సవాలుగానే అనిపిస్తుంది. వ్యక్తిగతంగా కాదు.. కేవలం అక్కడి పరిస్థితుల రీత్యా. అయినప్పటికీ చాలా సెట్లలో నాకు ఎంతో ప్రోత్సాహం లభించింది. నేను పనిచేసిన అద్భుతమైన దర్శకులలో 98శాతం మంది నాతో చక్కగా ఉన్నారు. అయితే ఎవరి పద్ధతి వారిదని నేను నమ్ముతా. కానీ ఎంచుకున్న కథలో మీరు వంద శాతం న్యాయం చేస్తున్నారో లేదో చూసుకోవాలి".


నాకిది అలవాటే

"నేను సినీ నేపథ్యం లేని కుటుంబం నుంచి వచ్చిన నటిని. నేను పనిచేయాలని కోరుకున్న జాబితాలో ఉన్న దర్శకులు నా ప్రతిభను గుర్తించి వారి దర్శకత్వంలో నటించే అవకాశాలు ఇస్తారని ఎదురుచూశా. కానీ బయటి వ్యక్తిగా వచ్చి వాణిజ్యపరంగా విజయం సాధించినా కూడా నా తర్వాతి సినిమా కోసం వేచి చూడాల్సి వచ్చింది. ఇది ఫిర్యాదు కాదు.. వాస్తవాలు చెప్తున్నా. అయినా నాకిది అలవాటైపోయింది. దీంతో నాకెలాంటి ఇబ్బంది లేదు. కానీ నాకు అవకాశం వచ్చిన ప్రతీసారి ఆ పాత్రను ఆస్వాదిస్తూ.. పూర్తిగా ఆనందిస్తూ చేస్తాను".

# సంచారమే ఆనందం



'బేబి' విజయం తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య జంటగా నటిస్తున్న రెండో సినిమా 'ఎపిక్ - ఫస్ట్ సెమిస్టర్'. '90స్' ఫేమ్ ఆదిత్య హాసన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శివాజీ కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమా త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేశారు. "సంచారమే ఎంతో బాగున్నదీ.. దీనంత ఆనందం ఏమున్నదీ" అంటూ సాగిన ఈ పాటకు హేషమ్ అబ్దుల్ వాహబ్ స్వరాలు సమకూర్చారు. గోరేటి వెంకన్న సాహిత్యమందించడంతో పాటు హేషమ్‌తో కలిసి స్వయంగా ఆలపించారు. ఈ పాటలో ఆనంద్ - వైష్ణవిల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమా లండన్ నేపథ్యంలో సాగే అందమైన ప్రేమకథతో ముస్తాబవుతోంది.



# పుష్పలో ఆ ఫేమస్ డైలాగ్ నాదే..

టాలీవుడ్ స్టార్ బ్యూటీ మంచు లక్ష్మి ఎప్పుడూ తన ప్రత్యేకమైన స్టైల్‌తో వార్తల్లో నిలుస్తుంటారు. తెలుగు, ఇంగ్లీష్ కలిపి ఆమె మాట్లాడే విధానం సోషల్ మీడియాలో తరచూ మీమ్స్‌గా మారుతూ ట్రెండ్ అవుతుంటుంది. తాజాగా ఆమె చేసిన మరో కామెంట్ ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా బ్లాక్‌బస్టర్ సినిమా "పుష్ప" లో వినిపించిన ఫేమస్ డైలాగ్ గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇటీవల "లేచింది మహిళా లోకం" అనే సినిమా ఈవెంట్‌లో మంచు లక్ష్మి పాల్గొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ఫ్లవర్ అనుకున్నావా... ఫైర్!" అనే డైలాగ్ గురించి ప్రస్తావించారు. "ఫ్లవర్ అనుకున్నావా... ఫైర్ అనేది మొదట నేనే చెప్పాను. ఆ డైలాగ్ నాదే. కావాలంటే పాత వీడియోలు చెక్ చేసుకోండి" అంటూ మంచు లక్ష్మి చెప్పడంతో అక్కడున్న వారంతా ఆశ్చర్యపోయారు. ఆమె చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతున్నాయి.నిజానికి చాలా సంవత్సరాల క్రితం ఒక ఇంటర్వ్యూలో మంచు లక్ష్మి తన వ్యక్తిత్వం గురించి మాట్లాడుతూ "నన్ను ఫ్లవర్ అనుకుంటారు కానీ నేను ఫైర్" అంటూ చెప్పిన వీడియో ఇప్పుడు మళ్లీ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. దీంతో నెటిజన్లు ఆ పాత వీడియోను షేర్ చేస్తూ ఆమె కామెంట్లపై చర్చిస్తున్నారు. కొంతమంది నెటిజన్లు మంచు లక్ష్మి చెప్పింది నిజమేనని చెబుతుండగా, మరికొందరు మాత్రం దీనిపై సరదాగా మీమ్స్ తయారు చేస్తున్నారు. ఏది ఏమైనా ఆమె చేసిన వ్యాఖ్యలతో మరోసారి సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నారు మంచు లక్ష్మి. మొత్తం మీద తన మాటలతో ఎప్పుడూ చర్చలో ఉండే మంచు లక్ష్మి, ఈసారి "ఫ్లవర్ అనుకున్నావా... ఫైర్!" డైలాగ్ విషయంతో మళ్లీ నెటిజన్ల దృష్టిని ఆకర్షించారు. ఇప్పుడు ఈ కామెంట్స్‌పై సోషల్ మీడియాలో చర్చ కొనసాగుతోంది.

# అది కామెడీ కాదు.. మూర్ఖత్వం



దళపతి విజయ్ విడాకుల వివాదం చల్లారకముందే.. విజయ్, త్రిష కలిసి ఓ వివాహ వేడుకకు హాజరు కావడం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఈ వ్యవహారంపై ఎవరికి తోచినట్టు వాళ్లు సోషల్ మీడియాలో స్పందిస్తున్నారు. టాలీవుడ్ నటుడు పార్తిబన్ ఓ ఈవెంట్‌లో ఈ విషయంపై ప్రస్తావిస్తూ 'ఆమె కొన్ని రోజులు ఇంట్లోనే ఉండటం మంచిది. బయటకొస్తే ఎక్కడలేని సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది' అన్నారు. ఈ వ్యాఖ్యలపై త్రిష తన సోషల్ మీడియా ద్వారా పరోక్షంగా స్పందిస్తూ.. 'చేతిలో మైక్ ఉంది కదా అని ఏదిపడితే అది మాట్లాడితే కామెడీ అవ్వదు. మూర్ఖత్వం అవుతుంది..' అంటూ కౌంటరిచ్చింది. దాంతో గతుక్కుమన్న పార్తిబన్ వెంటనే మరో పోస్ట్ పెట్టారు. 'ఈ విషయంలో నేను మాట్లాడింది తప్పుగా అర్థం చేసుకున్నారు. ఇప్పుడు నాకు పశ్చాత్తాపపడటం తప్ప మరో మార్గం లేదు' అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. వీరిద్దరి స్టేట్మెంట్లు ప్రస్తుతం తమిళనాట వైరల్‌గా మారాయి.



# మాతృభాషంత స్వచ్ఛంగా మాట్లాడుతున్నా

తెలుగులో స్టార్‌డమ్‌ని అనుభవిస్తూ కూడా తెలుగు నేర్చుకోవాలనే సోయి ఉండదు కొందరు కథానాయికలకు. ప్రస్తుతం ఉన్న కథానాయికల్లో నిత్యామీనన్, సాయిపల్లవి, కీర్తిసురేశ్, రష్మిక మందన్న, అనుపమ పరమేశ్వరన్.. తదితర తారలు మాత్రం చక్కగా తెలుగు నేర్చుకొని, తమ పాత్రలకు తామే డబ్బింగ్ చెప్పకుంటూ, ఆదరించిన భాషపై అభిమానం చూపిస్తున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోకి సంయుక్త మీనన్ కూడా చేరింది. రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్‌లో ఆమె మాట్లాడిన తెలుగు అందరిని ఆకట్టుకుంది. ఆ క్లిప్‌లు నెట్టింట వైరల్‌గా మారాయి. 'తొలిరోజుల్లో నాకు అసలు తెలుగు రాదు. 'విరూపాక్ష' చేస్తున్న టైమ్‌లో తెలుగు నేర్చుకోవాలని ఫిక్సయ్యాను. నేర్పేందుకు ట్యూటర్లను పెట్టుకున్నాను. వారివల్లే ఇంత త్వరగా మాట్లాడగలుగుతున్నా. ప్రస్తుతం తెలుగు నా మాతృభాషలాగే మారిపోయింది. ఇకపై నా పాత్రలకు నేనే డబ్బింగ్ చెప్పకుంటా' అంటూ గర్వంగా చెప్పకొచ్చింది సంయుక్త మీనన్. భీమ్లానాయక్, బింబిసార, సార్, విరూపాక్ష, నారీనారీ నడుమ మురారి..

# కొత్త కథకు గ్రీన్ సిగ్నల్?



ఇటీవలే వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టిన అగ్రహీరో విజయ్ దేవరకొండ.. నిదానంగా మళ్లీ కెరీర్‌పై దృష్టి సారించారు. ప్రస్తుతం ఆయన చేతిలో రెండు సినిమాలున్నాయి. వాటిలో ఒకటి రాహుల్ సంకృత్యాన్ 'రణబాలి' కాగా, రెండోది రవికిరణ్ కోలా 'రౌడీ జనార్ధన'. ప్రస్తుతం ఈ రెండు సినిమాలూ నిర్మాణ దశలో ఉన్నాయి. ఇప్పుడు తాజాగా విజయ్ మరో సినిమాకు సంతకం చేసినట్టు తెలుస్తోంది.

నానితో 'హాయ్ నాన్న' వంటి ఎమోషనల్ లవ్‌స్టోరీని తెరకెక్కించిన శౌర్యువ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారట. నిజానికి 'హాయ్ నాన్న' తర్వాత ఎన్టీఆర్ కోసం ఓ కథ రాసుకున్నాడు శౌర్యువ్. తారక్‌కు ఉన్న కమిట్‌మెంట్స్ వల్ల అది వర్కవుట్ కాలేదు. ఇప్పుడు అదే కథను విజయ్‌కు వినిపించాడని, విజయ్‌కు కూడా కథ నచ్చడంతో గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ఓ వార్త ఫిల్మ్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నది.

'హాయ్ నాన్న' వంటి క్లాస్ మూవీతో ప్రేక్షక హృదయాలను టచ్ చేసిన శౌర్యువ్.. ఈసారి మాత్రం భారీ యాక్షన్ స్క్రిప్ట్‌నే సిద్ధం చేశాడట. ప్రతిష్ఠాత్మక కెవిఎన్ ప్రొడక్షన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనున్నదని సమాచారం. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలో రానున్నది.

Printed, Published and Owned by **B.PRAMOD KUMAR**, B258, Phase1, Vanasthalipuram, Hyderabad 70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor : **N.Ramakrishna Reddy**, email: citytimestd@gmail.com, **RNI: APTEL/2001/5896**